# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 12

సోమవారం, 16 సెప్టెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ప్రపంచ నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి భట్టి

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు అరుదైన గౌరవం



**హైదరాబాద్:** ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు అరుదైన గౌరవం లభించింది. ఈ నెల 18 నుంచి 21 వరకు మెక్సికో దేశం న్యూవోలియోన్‌లోని మోంటిగ్రో నగరంలో జరగనున్న 19వ ప్రపంచ నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరుకావాల్సిందిగా భట్టి విక్రమార్కను నిర్వాహకులు ఆహ్వానించారు. ప్రగతి కోసం శాంతి అనే ప్రధాన అజెండాతో ఈ సమావేశాలు జరగనున్నాయి. నోబెల్ శాంతి, ప్రపంచ శాంతి పురస్కార గ్రహీతల విజ్ఞానాన్ని ఉపయోగించుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు ఆహ్వానంలో పేర్కొన్నారు. ప్రపంచ సమస్యల పరిష్కారానికి వ్యూహాలు, కార్యాచరణను ఈ సమా వేశంలో రూపొందిస్తారని తెలిపారు.



# మా జోలికొస్తే వీపు చింతపండే

## మా మంచితనాన్ని చేతకానితనంగా తీసుకోవద్దు.. గత ఎన్నికలు సెమీఫైనల్స్ మాత్రమే

### 2029లో రాహుల్‌ను ప్రధానిని చేస్తాం

**బీసీ కులగణన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు**

**రాబోయే పంట నుంచి సన్న వడ్లకు రూ.500 బోనస్**

**పీసీసీ అధ్యక్షుడి బాధ్యతల స్వీకరణ సభలో సీఎం రేవంత్**

**హైదరాబాద్:** "మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు సెమీఫైనల్స్ మాత్రమే.. 2029లో ఫైనల్స్ ఉన్నాయి... వాటిలో విజయం సాధించి ఎర్రకోటపై మువ్వన్నెల జెండా ఎగరేయాలి. రాహుల్ గాంధీని ప్రధానిని చేసినప్పుడే ఫైనల్స్ గెలిచినట్లు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 2029లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 15 స్థానాలు కాంగ్రెస్ సాధిస్తేనే ఫైనల్స్ గెలిచినట్టని.. అప్పటివరకు పార్టీ శ్రేణులెవరూ విశ్రమించొద్దని పిలుపునిచ్చారు. ఆదివారం గాంధీభవన్‌లో మహేశ్‌కుమార్ గౌడ్ పీసీసీ అధ్యక్షుడిగా పదవీబాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. "2004, 2009లో కాంగ్రెస్, 2014, 2018లో భారాస నెగ్గాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోనూ రెండోసారి గెలిచి పదేళ్ల పాటు నిరంతరాయంగా కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది. నిన్న, మొన్న వారొకరు, వీరొకరు మోపయ్యారు. వాళ్లో, వాళ్ల అనుచరులో మన కార్యకర్తలపై కేసులు పెట్టాలనో.. దాడులు చేస్తామనో ప్రయత్నం చేస్తున్నారు. మనింటికి వస్తామని చెప్పారు. కానీ మనోళ్లే వాళ్లింటికి పోయారు. అంతా అయ్యాక చెపుతున్నారు తన్నారని... మా కార్యకర్తలను రా చూద్దాం అని ఎందుకు పిలిచారు..? శాంతిభద్రతలను కాపాడాలని నేను పోలీసులకు చెప్పాను. కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరి జోలికీ పోరు.. వారి జోలికి ఎవరైనా వస్తే ఊరుకునేది లేదు. మా మంచితనాన్ని చేతకానితనం అనుకుంటే సహించేది లేదని చెప్పదలుచుకున్నా.



#### మహేశ్‌కుమార్ గౌడ్‌పై పూర్తి విశ్వాసం ఉంది

పీసీసీ అధ్యక్షుడిగా సౌమ్యుడు మహేశ్‌కుమార్ గౌడ్ వచ్చారు. నాకు ఆయనపై సంపూర్ణ విశ్వాసం ఉంది. మహేశ్ వెనుక నేనున్నాను. ఇప్పటివరకూ జరిగిన ఎన్నికలు నాయకులకు సంబంధించినవి. పార్టీ అధ్యక్షుడిగా పూర్తి సమయాన్ని కేటాయించే వారిని నియమించాలని సోనియాకు చెప్పాను. బలహీన వర్గాలకు సముచిత స్థానం ఇవ్వాలని మహేశ్‌కుమార్‌గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా ఖర్గే, సోనియా నియమించారు. ప్రభుత్వ కార్యక్రమాలను పీసీసీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఇకనుంచి జరగబోయే సర్పంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ, జడ్పీ ఎన్నికలు కార్యకర్తలకు సంబంధించినవి. వారిని గెలిపించడానికి పీసీసీతో సమన్వయంతో పనిచేస్తాం. నేతలందరం స్థానిక ఎన్నికల కోసం ఎక్కువగా కష్టపడతాం. రాబోయే మూడు నాలుగు నెలల్లో బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తాం. వాటిలో కార్యకర్తలను గెలిపించాల్సిన బాధ్యత మా నాయకులపై ఉంది.

**మరో 35 వేల కొలువులు:** ఈ ఏడాది ఆఖరులోగా మరో 35 వేల ఉద్యోగాలు ఇస్తాం. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోగా 65 వేల ఉద్యోగాలు ఇచ్చిన ప్రభుత్వం మాది తప్ప దేశంలో ఇంకొకటి లేదు. 35 వేల మంది టీచర్లను బదిలీ చేసి 19 వేల మంది టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చిన ఘనత మా సర్కారుది. పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశానికి ఒక్క బంగారు పతకం కూడా రాలేదంటే దేశానికి అవమానం కాదా అని మోదీని అడుగుతున్నా. తెలంగాణ రాష్ట్రమంత ఉన్న దక్షిణ కొరియా 16 పతకాలు సాధించింది. తెలంగాణలో కూడా ఇలాగే స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుచేసి 2028 ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధిస్తాం. హైదరాబాద్ విమానాశ్రయాన్ని వై.ఎస్. నిర్మిస్తే నగరానికి అంతర్జాతీయ ఖ్యాతి వచ్చింది. దీన్ని విశ్వనగరంగా మార్చేందుకు కృషి చేస్తున్నాం. సైబరాబాద్‌ను చంద్రబాబు, వై.ఎస్.లు నిర్మించారు. అధునాతన ఫ్యూచర్ సిటీ నిర్మించే బాధ్యతను మేం తీసుకున్నాం.

#### హరీశ్‌రావు ఎక్కడ?

**ఇచ్చిన మాట ప్రకారం 23 లక్షల మంది రైతులకు రూ.18 వేల కోట్లను వేసి వారి కళ్లల్లో ఆనందాన్ని చూశాం. రాజీనామా చేస్తానన్న హరీశ్‌రావు ఎక్కడ? నేను రుణమాఫీ చేసిన రైతుల వివరాలు పంపిస్తా. ఆయన రాజీనామా చేయాలి. రూ.2 లక్షలకు పైగా బాకీ ఉన్న రైతులు పైనున్న సొమ్మును వెంటనే బ్యాంకులో చెల్లిస్తే ప్రభుత్వం మాఫీ చేస్తుంది. వచ్చే పంట నుంచి సన్నవడ్లకు రూ.500 చొప్పున బోనస్ ఇచ్చి ఆదుకునే ప్రభుత్వం మాది.**

#### అధికారంలోకి రాగానే రెండు గ్యారంటీల అమలు

మేం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మొదటి రెండు గ్యారంటీలను అమలు చేశాం. ఇప్పటివరకు 85 కోట్ల మంది ఆడబిడ్డలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచి పేదలకు వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తూ పేదల ఇళ్లలో వెలుగులు నింపుతున్నాం. రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందించి మహిళలను ఆదుకుంటున్నాం. ఇచ్చిన మాట ప్రకారం పంద్రాగస్టులోగా రూ.2 లక్షల రుణమాఫీ చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూశాం. కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు ఊడగొడితే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నికల పాదయాత్రలో చెప్పాం.

# ఒక్క ఎకరానూ ఎండిపోనివ్వం

**వారంలో పాలేరు ప్రధాన కాలువ మరమ్మతులు పూర్తి**

**కేంద్ర సాయానికి ఎదురుచూడకుండా పనులు**

**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**



అకాల వర్షాలు, వరదలకు రాష్ట్రంలో తెగిన కాలువలు, చెరువుల పునరుద్ధరణ వేగవంతంగా జరుగుతోందని, వాటి కింద ఒక్క ఎకరా కూడా ఎండిపోనివ్వబోమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు, రైతులు ఇబ్బందులు పడకుండా సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గ సభ్యులు క్షణం తీరికలేకుండా పనిచేస్తున్నారన్నారు. నాగార్జునసాగర్ నుంచి ఖమ్మం జిల్లా పాలేరు జలాశయానికి వెళ్లే ఎడమ ప్రధాన కాలువ, బ్రాంచి కాలువలు పలు చోట్ల తెగిపోగా.. నీటిపారుదల శాఖ వాటి మరమ్మతులను ప్రారంభించింది. ఆ పనుల్లో వేగం పెంచేందుకు మంత్రి ఆదివారం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరిన ఆయన సూర్యాపేట జిల్లా నడిగూడెం, హుజూర్‌నగర్, చిల్కూరు మండలాల్లో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ పనుల వద్ద, హెలికాప్టర్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.

#### మునుపెన్నడూ చూడనంత నష్టం

"రాష్ట్రంలో గత నెల 31 నుంచి సెప్టెంబరు 2 వరకు భారీ వరదలు పోటెత్తాయి. వివిధ జిల్లాల్లో మునుపెన్నడూ లేనంత నష్టం చోటుచేసుకుంది. పాలేరు జలాశయ మట్టం అమాంతం పెరిగింది. ఎడమ ప్రధాన కాలువ నీటి సామర్థ్యం 96,795 క్యూసెక్కులైతే ఒక్కసారిగా 1.97 లక్షల క్యూసెక్కుల వరద వచ్చింది. దీంతో ఈ కాలువ రెండు చోట్ల కొట్టుకుపోయింది. నడిగూడెం మండలం కాగితం రామచంద్రాపురం సమీపంలో 132 కి.మీ. వద్ద కట్ట తెగింది. కాలువలో బెడ్, లైనింగ్ తీవ్రంగా దెబ్బతింది. కట్టపై నుంచి నీళ్లు పొర్లి భారీగా కోతకు గురైంది. పంట పొలాల్లో ఇసుక మేటలు వేసింది. వీటి మరమ్మతులకు రూ.2 కోట్లు మంజూరు చేశాం. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోనూ 133.5 కి.మీ. వద్ద గండిపడింది. ఈ కాలువ తెగిపోవడంతో 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు నిలిచిపోయింది. వారంలో పనులను పూర్తిచేస్తాం. ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా కాపాడతాం. హుజూర్‌నగర్ మండలం కరక్కాయలగూడెం సమీపంలోని ముక్త్యాల బ్రాంచి కాలువ కింద వివిధ మండలాల్లో లక్ష ఎకరాలవరకు ఆయకట్టు ఉంది. ఈ కాలువకు పడిన గండి పూడ్చివేత పనులు కొనసాగుతున్నాయి. మూడు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాను.

#### ట్రాక్టరుపై ప్రయాణించి పరిశీలన

సాగర్ బ్రాంచి కాలువపై గోతులు ఏర్పడటంతో మంత్రి ట్రాక్టరుపై ప్రయాణించి పనులు పరిశీలించారు. చిల్కూరు మండలం ఆర్లగూడెం గ్రామం సమీపంలోని రెడ్లకుంట గండి వద్ద పనుల తీరును చూశారు. ఈ సందర్భంగా రైతులు మంత్రిని కలిసి తమకు జరిగిన నష్టాన్ని వివరించారు. పనులను త్వరితగతిన పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఏమాత్రం ఆందోళన చెందాల్సిన అవసరంలేదని వారికి భరోసా కల్పించారు.

#### మరమ్మతులకు రూ.483 కోట్లు

రాష్ట్రవ్యాప్తంగా 773 చెరువులు, కాలువలు తెగిపోయాయి. వాటి శాశ్వత మరమ్మతులకు రూ.483 కోట్లు అవసరమని అంచనా వేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాం. కేంద్రం నుంచి సాయం వచ్చే వరకు ఆగడం లేదు. రాష్ట్ర ప్రభుత్వమే నిధులు కేటాయించి మరమ్మతులు పూర్తి చేస్తోంది. వరదలకు రాష్ట్రంలో రూ.10,300 కోట్ల నష్టం సంభవిం చింది. ఈ నష్టంపై కేంద్రానికి నివేదిక అందజే శాం. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో 24 గంటల్లో పనులు నాణ్యంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించాం. పనుల సత్వర పూర్తికి టెండర్లు పిలిచే స్వేచ్ఛను నీటిపారుదల శాఖ ఇంజినీర్లకు ఇచ్చాం. ప్రకృతి వైపరీత్యాలు వస్తే ఇంత త్వరగా స్పందించి నష్టనివారణ చర్యలు చేపట్టిన ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఏదీ లేదు" అని మంత్రి పేర్కొన్నారు.



# నిన్ను లిల్లీపుట్ అనాలా?..

**ఒక్కసారే ఎక్కువ.. రెండోసారి పగటి కలే..**

**నేను పొడుగున్న అంటున్నావ్..**

**రైతు రుణమాఫీపై అన్నీ అబద్ధాలే**

**సీఎం అబద్ధాల బురదతో ఇబ్బంది పడుతున్నారు**




**హైదరాబాద్:** 'కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి ప్రభుత్వం ఏర్పాటు చేసుడే ఎక్కువ.. రెండుసార్లు గెలుస్తారని అనుడం పగటి కలలు కనడుమే' అని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఐదేళ్లలోపు ప్రభుత్వాలు పోయాయని వ్యాఖ్యానించారు. తెలంగాణభవన్‌లో ఆదివారం హరీశ్‌రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై నిప్పులు చెరిగారు. 'అదృష్టం బాగుంటే ఐదేళ్లు ఉంటావు. మంచిగా ప్రవర్తించు. ఎక్కడైనా కాంగ్రెస్ పార్టీ ఒక్కసారికే పోతుంది. రెండుసార్లు అధికారంలో ఉంటానని పగటి కలలు కనకు. అడ్డగోలుగా అబద్ధాలు చెప్పి ముఖ్యమంత్రి పదవి ఇజ్జత్ తీస్తున్నావు. సీఎం కుర్చీ గౌరవం తగ్గిస్తున్నావు. రాష్ట్రంలో రెండు రకాల వరదలతో ప్రజలు తిప్పలు పడుతున్నారు. ఒకటి వర్షాలతో వచ్చిన వరద అయితే...రెండోది చిల్లర ముఖ్యమంత్రి అబద్ధాల వరద. మోరీల కంపును మించిపోయింది ముఖ్యమంత్రి నోటి కంపు. ప్రభుత్వంలో ఉన్నాననే సోయి..ముఖ్యమంత్రి కుర్చీ మీద కూర్చున్నా అనే ఇంగితం లేక మాట్లాడుతున్నాడు. పదే పదే నా పొడుగును గురించి దుర్భాషలాడుతున్నావు. నేను పొడుగే. తెలంగాణ ఉద్యమం నన్ను మరింత ఎత్తుకు చేర్చింది. నీ బుద్ధి కురుచ. నీ చరిత్ర కురుచ. నీ భాష కురుచ. నీ కురుచతనం వల్ల నీకు కలిగిన ఆత్మనూన్యత వల్ల పదేపదే నా పొడుగు గురించి మాట్లాడుతున్నావు. నేను తాటి చెట్టంత ఎదిగిన. నువ్వు వెంపలి చెట్టంత కూడా ఎదగలే. నిన్ను లిల్లీపుట్ అని నేను అనలేనా. సన్నాసి అని నేను అనలేనా.. నా ఎత్తు ఎంత ఉంటే ఎందుకు. ఇప్పటికీ 20 సార్లు మాట్లాడివ్ నా ఎత్తు గురించి'అని తీవ్రస్థాయిలో హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

#### రుణమాఫీ ఎక్కడ అయిందో చెప్పు...

'రుణమాఫీ పూర్తి చేశా అని దేవుళ్ల మీద ఒట్లు పెట్టి అబద్ధాలు చెప్పినవ్. రుణమాఫీ అయ్యిందని నిరూపిస్తావా? కొండారెడ్డిపల్లి చౌరస్తా లేదా మా సిద్దిపేట వెంకటాపురం పోదామా? వెంకటాపురం గ్రామంలో 122 మంది ఉంటే.. 82 మందికి కాలేదు. రుణమాఫీ విషయంలో సీఎంకు, వ్యవసాయశాఖ మంత్రి మాటల మధ్య తేడాలున్నాయి. రెండు లక్షలపైన మిత్తి ఉంటే కట్టిన వాళ్ల లిస్ట్ పంపుతున్నానని, దమ్ముంటే వాళ్లకు మాఫీ చెయ్యి అని ఆ వివరాలు హరీశ్‌రావు వెల్లడించారు.

# విమోచన దినంపై వైఖరేంటి?: బండి సంజయ్




**రసూల్‌పురా:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు జై తెలంగాణ అని నినదించి ఇపుడు ఎందుకని విమోచన దినోత్సవం జరపడం లేదో సమాధానం చెప్పాలని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. నిజాం నవాబు, రజాకార్ల అరాచకాలకు ఎదురొడ్డి పోరాడిన అమరవీరుల విశేషాలను తెలియజేసే ఫొటో ఎగ్జిబిషన్‌ను ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రధాని నరేంద్రమోదీ ఆదేశాల మేరకు కేంద్ర సాంస్కృతిక, హోంశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రతీ ఒక్కరు

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం, 16 సెప్టెంబర్, 2024

# కేటీఆర్ ట్వీట్.. మంత్రి శ్రీధర్‌బాబు కౌంటర్



**పెద్దపల్లి జిల్లా:** ఎవరు తెలివితేటలు చూపిస్తున్నారో ప్రత్యక్షంగా కనబడుతోందంటూ కేటీఆర్ ఎక్స్‌లో చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. "ఎమ్మెల్యే అరికెపూడి గాంధీయే తాను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అని వ్యాఖ్యానించారు. మీకు సంబంధించిన అంశాల విషయంలో మీరు తలదూర్చినట్టు మేము తలదూర్చం" అని మంత్రి వ్యాఖ్యానించారు. "మీ పార్టీ అంతర్గత సమస్యల్ని మీరు పరిష్కరించుకోవాలి. మా పార్టీపై నెపం వేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ఎవరు తెలివిగలవారో ప్రజలే చెప్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఇక్కడ ప్రజలందరూ తెలంగాణ ప్రజలే.. వారందరినీ గౌరవిస్తాం. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను అంతర్జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ముందుకు తీసుకెళ్తాం" అని శ్రీధర్‌బాబు చెప్పారు. "రాజకీయాలకు అతీతంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను మరింత పెంచడానికి అందరూ పాలుపంచుకోవాలి. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కొన్ని ప్రతిపక్షాలు దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయి. ఎవరు ఏం చేసినా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు ఎలాంటి ఇబ్బందీ లేదు" అని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

# 'మీ కంటే పాలన మాకే బాగా తెలుసు': కేటీఆర్‌కు మంత్రి పొన్నం కౌంటర్

కరీంనగర్: హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొన్నంప్రభాకర్ గట్టి కౌంటర్ ఇచ్చారు. ఆదివారం(సెప్టెంబర్15) కరీంనగర్‌లోని మానకొండూరు చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పొన్నం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ' హైదరాబాద్‌లో శాంతి భద్రతలు ఉండొద్దని కోరుకుంటున్నారా? గత పదేళ్లలో ఏం జరిగిందో మాకు తెలియదా? పరిపాలించే సత్తా మీకు మాత్రమే ఉందని అనుకోవద్దు. మీకంటే పాలన మాకే బాగా తెలుసు. హైదరాబాద్ లో నిమజ్జనం ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్వేచ్ఛ గా నిమజ్జనం చేసేలా కార్యాచరణ రూపొందించాం. సచివాలయం కూడా నిమజ్జనం రోజు పూర్తి స్థాయిలో పని చేస్తుంది. గతంలో సచివాలయంలో పని జరగకపోయేది. గణేష్ నిమజ్జనం వేళ బీఆర్ఎస్ వాళ్లు గురించి మాట్లాడటం కూడా వృధా'అని పొన్నం అన్నారు.

# విమోచన దినంపై వైఖరేంటి?: బండి సంజయ్

మొదటి పేజీ తరువాయి

చూడాలని భావిత రాలకు నిజాం నిరంకుశ పాలనలో రజాకార్ల ఆకృత్యాల వల్ల ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు, అవమానాలు పడ్డారో, ఏయే ప్రాంతాల్లో ఉద్యమాలు జరిగాయో ఫొటో ఎగ్జిబిషన్ తెలియజేస్తుందని చెప్పారు. గతంలో ఉన్న రజాకార్ల దళం నేడు ఎంఐఎం పార్టీగా మారిందని అలాంటి దళాన్ని నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పొగుడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ సమైక్యదినం అంటే కాంగ్రెస్ వాళ్లు ప్రజాపాలన అంటున్నారని ప్రజావంచన దినోత్సవం అని పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. పాఠ్యాంశాల్లో తెలంగాణచరిత్ర చేర్చాలన్న ఆలోచన త్వరలో ఫలిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్. చింతల రామచంద్రారెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, పీఎల్.శ్రీనివాస్ నగర నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల సభ్యులకు రెండేసి చీరలు

## రాష్ట్రంలో 63 లక్షల మంది లబ్ధిదారులు

## విధివిధానాలపై తెలంగాణ చేనేత, జౌళిశాఖ కసరత్తు

**హైదరాబాద్:** మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులకు ఉచిత చీరల పంపిణీకి చేనేత, జౌళిశాఖ కసరత్తు చేపట్టింది. ఆర్థిక అంచనాలు, తయారీ విధానంతోపాటు లబ్ధిదారుల వివరాలు ఇవ్వాలని రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) నుంచి సమాచారం కోరింది. బతుకమ్మ చీరల పథకాన్ని రద్దు చేసి దాని స్థానంలో స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు ఏటా రెండేసి చీరలు అందిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 9న హైదరాబాద్‌లో జాతీయ చేనేత సాంకేతిక సంస్థ(ఐఐహెచ్‌టీ) ప్రారంభోత్సవ సభలో ప్రకటించారు. ప్రస్తుత అంచనాల ప్రకారం రాష్ట్రంలో 63.86 లక్షల మంది మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. వారికి ఏటా రెండేసి చొప్పున అంటే 1,27,72,000 చీరలు పంపిణీ చేయాల్సి ఉంటుంది.

**మరమగ్గాలతోనే తయారీ:** గత ఏడాది బతుకమ్మ చీరల పంపిణీ పథకం కింద రూ.335 కోట్లు ఖర్చు చేసి కోటి మందికి ఒక్కో చీర చొప్పున పంపిణీ చేశారు. వాటిని సిరిసిల్లలో తయారు చేయించారు. సీఎం రేవంత్‌రెడ్డి చేనేత చీరలు పంపిణీ చేస్తామని ప్రకటించినా అంతపెద్ద మొత్తంలో తయారీ సామర్థ్యం రాష్ట్రంలో లేదని అధికారులు గుర్తించారు. ఒక్కో చీరకు ఆరు మీటర్ల చొప్పున 7.66 కోట్ల మీటర్ల వస్త్రం అవసరం. రాష్ట్రంలో ప్రస్తుతం చేనేత వస్త్రాల సామర్థ్యం 7 లక్షల మీటర్ల మేరకే ఉంది. ఈ క్రమంలో మరమగ్గాల(పవర్‌లూమ్) చీరలనే అందించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. అలాగే పథకంలో చేనేతకూ భాగస్వామ్యం కల్పిస్తూ కొంత మేరకు ఆర్డర్లు ఇవ్వాలని యోచిస్తున్నారు. గతంలో ఉన్న బతుకమ్మ చీరలపై విమర్శల దృష్ట్యా మహిళా సంఘాలకు ఇచ్చే వాటిని నాణ్యత, నవ్యతతో తయారు చేయించాలని భావిస్తున్నారు.

### తయారీకి ఆరు నెలలు

పథకం విధివిధానాలు ఖరారై.. ఆర్డర్ ఇస్తే 1.27 కోట్ల చీరల తయారీకి ఆరు నెలల వరకు సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన వచ్చే ఏడాది ఉగాది వరకు తయారయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో బతుకమ్మ ఉచిత చీరల పథకానికి చేనేత, జౌళి శాఖ నిధులనే వెచ్చించారు. ఈసారి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని నిధులను వెచ్చించాలని చేనేత శాఖ యోచిస్తోంది. సెర్ప్‌నూ భాగస్వామిగా చేసుకోవాలని భావిస్తోంది. ఈ మేరకు సెర్ప్‌తో త్వరలో సమావేశం నిర్వహించనున్నారు.

# వైద్య రంగం బలోపేతానికి రూ. 4,944 కోట్లు

## రోడ్‌మ్యాప్ రూపొందించిన వైద్య, ఆరోగ్యశాఖ.. రాష్ట్రవ్యాప్తంగా 60 మినీహబ్‌ల ఏర్పాటు

**హైదరాబాద్:** రాష్ట్రంలో ప్రజారోగ్యాన్ని బలోపేతం చేయాలని వైద్య, ఆరోగ్యశాఖ నిర్ణయించింది. తద్వారా సామాన్యులకు ప్రభుత్వ వైద్యాన్ని మరింత చేరువలోకి తేవాలని యోచిస్తోంది. దీనికోసం మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రోడ్‌మ్యాప్ తయారు చేసింది. ప్రభుత్వంలో డయాగ్నొస్టిక్ సెంటర్లు మొదలు... మానవ వనరుల అభివృద్ధి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో పరికరాల వరకు అన్ని రకాలుగా మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా రూ.4,944 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించింది. ప్రధానంగా 14 కాంపోనెంట్లపై దృష్టిసారించింది. ట్రామా కేర్ సెంటర్లు, డయాలసిస్ సెంటర్లు, వాస్క్యులర్ యాక్సెస్ సెంటర్లు, ఇంటిగ్రేటెడ్ క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్స్, డయాగ్నొస్టిక్ సర్వీసెస్ పెంపు, డ్రగ్ డీఅడిక్షన్ సెంటర్లు, కొత్త ఉస్మానియా, టిమ్స్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో పరికరాలు, ఆరోగ్య కార్డులు, పీఎంయూలు, కేన్సర్ కేర్‌లపై ప్రత్యేకంగా ఫోకస్ పెడుతోంది.

### డయాగ్నొస్టిక్ సేవలకే అత్యధికం

టి-డయాగ్నొస్టిక్ సేవల బలోపేతానికి వైద్య ఆరోగ్యశాఖ అత్యధికంగా రూ. 1,044 కోట్లు ఖర్చు చేయనుంది. ఇందులోభాగంగా మరో 60 మినీ హబ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఒక్కో హబ్‌కు రూ.10 కోట్ల చొప్పున రూ.600 కోట్లు కేటాయించనుంది. అలాగే ప్రతీ బోధనాసుపత్రిలో ఒక ఎంఆర్ఐ ఏర్పాటుకు మొత్తం రూ.444 కోట్లు ఖర్చు చేయనుంది. రెండో ప్రాధాన్యంగా ప్రభుత్వం ట్రామా కేర్ సెంటర్లపై దృష్టిసారించింది. అందుకోసం రూ. 921 కోట్లు కేటాయించింది. రాష్ట్రంలో కొత్తగా 109 ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేసింది. 35 ప్రభుత్వ సాధారణ ఆసుపత్రులు సహా నిమ్స్ పరిధిలో ఇవి ఏర్పాటు




కానున్నాయి.

### పరికరాలకు రూ.750 కోట్లు

టిమ్స్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో అత్యాధునిక పరికరాల కోసం రూ.750 కోట్లు ఖర్చు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మూడు టిమ్స్‌లు, వరంగల్‌లోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో పరికరాల కోసం రూ.550 కోట్లు ఖర్చు చేస్తారు. సనత్‌నగర్ టిమ్స్‌లో రూ.50 కోట్లతో స్టేట్ ఆర్గాన్ అండ్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్‌ను ఏర్పాటు చేస్తారు. అలాగే గచ్చిబౌలి టిమ్స్‌లో నెఫ్రాలజీ, యూరాలజీలో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను రూ.150 కోట్లతో ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలోని 35 జీజీహెచ్ ఆసుపత్రుల్లో ఒక్కోచోట రూ.350 కోట్లతో 30 పడకలతో డ్రగ్ డీఅడిక్షన్ సెంటర్లను నెలకొల్పుతారు.

### మరికొన్ని నిర్ణయాలు...

- కొత్తగా 108 డయాలసిస్ సెంటర్ల ఏర్పాటుకు రూ. 54 కోట్లు
- ఆరోగ్య మహిళ కార్యక్రమం సహా ఎంసీహెచ్ సేవలను బలోపేతం చేస్తారు. ప్రస్తుతం 376 కేంద్రాల్లో ఆరోగ్య మహిళ కార్యక్రమాలు జరుగుతుండగా, వాటిని వెయ్యికి పెంచుతారు. అందుకోసం రూ.300 కోట్లు ఖర్చుచేస్తారు. రూ. 10 కోట్ల వ్యయంతో 10 నియోనాటల్ అండ్ పీడియాట్రిక్ ఐసీయూలను ఏర్పాటు చేస్తారు. అలాగే ప్రస్తుతం ఉన్న 44 యూనిట్లను ఆధునీకరిస్తారు.
- నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లలో రూ. 11 కోట్లతో కొత్తగా ఐవీఎఫ్ సెంటర్ల ఏర్పాటు.
- 35 జీజీహెచ్‌ల్లో వాస్క్యులర్ సెంటర్ల ఏర్పాటు. ఒక్కో సెంటర్‌కు రూ. 1.37 కోట్ల చొప్పున రూ. 49 కోట్లు.
- 35 బోధనాసుపత్రుల్లో ఎమర్జెన్సీ కేర్ ట్రైనింగ్ కోసం సిములేషన్ లేబొరేటరీలను ఏర్పాటు చేస్తారు. ఒక్కో సెంటర్‌కు రూ.7 కోట్ల చొప్పున రూ. 245 కోట్లు కేటాయిస్తారు.
- ఇంటిగ్రేటెడ్ క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్స్ కోసం రూ.510 కోట్లు కేటాయిస్తారు. అందులో 10 ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్స్ కోసం రూ.180 కోట్లు, 10 డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్ కోసం రూ.70 కోట్లు, 10 వాటర్ టెస్టింగ్ ల్యాబ్స్ కోసం రూ.160 కోట్లు, సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్ ఆధునీకరణ కోసం రూ. 100 కోట్లు కేటాయిస్తారు.
- హైదరాబాద్‌లోని సనత్‌నగర్, ఉస్మానియా, గాంధీ, నిమ్స్ ఆసుపత్రులు సహా నిజామాబాద్, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, వరంగల్‌లలో ఆర్గాన్ రిట్రీవల్ అండ్ స్టోరేజ్ సెంటర్ల కోసం రూ.30 కోట్లు కేటాయిస్తారు.
- కోక్లియర్ ఇంప్లాంట్ సెంటర్లను రూ.79 కోట్లతో నెలకొల్పుతారు.
- కొత్త ఉస్మానియా ఆసుపత్రిలో పరికరాల కొనుగోలుకు రూ. 250 కోట్లు ఖర్చు చేస్తారు.
- రాష్ట్రవ్యాప్తంగా హెల్త్ కార్డులు, ప్రోగ్రాం మానిటరింగ్ యూనిట్ (పీఎంయూ)ల కోసం రూ.180 కోట్లు వ్యయం చేస్తారు.
- రూ. 165 కోట్లతో డీ సెంట్రలైజ్డ్ కేన్సర్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తారు.

# ఫార్మాసిటీ ఉంటుందా? లేదా?

## ప్రాజెక్టు వద్దనుకుంటే రైతుల భూములు తిరిగి ఇచ్చేయాలి.. సీఎంకు కేటీఆర్ బహిరంగ లేఖ

**హైదరాబాద్:** ఫార్మాసిటీ ప్రాజెక్టును ప్రభుత్వం కొనసాగిస్తుందా? లేదా? అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు, సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. హైకోర్టు సైతం ఈ విషయంలో స్పష్టత కోరిందని, తక్షణమే ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాన్ని వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా రంగాల్లో హైదరాబాద్‌ను అంతర్జాతీయంగా నంబర్ వన్‌గా నిలిపే ఉద్దేశంతో ఫార్మా సిటీ అనే బృహత్తరమైన ప్రాజెక్టును గత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు. 9.7 బిలియన్ డాలర్ల పెట్టుబడులను సాధించే లక్ష్యంతో ఫార్మా సిటీ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయాలని భావించామన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 5 లక్షల మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందనే ఆలోచన చేశామన్నారు. భూ సేకరణను సైతం పూర్తి చేశామని తెలిపారు. అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఫార్మాసిటీ ప్రాజెక్టుపై గందరగోళం నెలకొందన్నారు. ఈ ప్రాజెక్టును రద్దు చేస్తున్నట్లుగా సీఎం ప్రకటించటంతో ఫార్మా సిటీలో పెట్టుబడులు పెట్టే సంస్థలు ఆందోళన చెందుతున్నాయన్నారు. ఫార్మా సిటీ వస్తే ఉద్యోగాలొస్తాయని భావించిన యువత, బతుకులు బాగుపడతాయని భూములు ఇచ్చిన రైతుల్లో గందరగోళం నెలకొందన్నారు. ఫార్మా సిటీ కోసం సేకరించిన భూమిని ఇతర ప్రాజెక్టుల కోసం వినియోగిస్తామంటే కుదరదని హైకోర్టు స్పష్టం చేసిందని



గుర్తు చేశారు. మొండి పట్టుదలకు పోయి రాజకీయాల కోసం తెలంగాణ ప్రయోజనాలను దెబ్బ తీయవద్దని కోరారు. ప్రాజెక్టును రద్దు చేయాలని భావిస్తే రైతుల భూములను తిరిగి అప్పగించాలని డిమాండ్ చేశారు. భూములను ఇతర అవసరాలకు వాడతామంటే రైతులతో పాటు బీఆర్ఎస్ కూడా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**ప్రజలు అన్నీ గమనిస్తున్నారు:** 'అసలు పార్టీలో చేర్చుకోవడం ఎందుకు? ఆ తర్వాత పదవులు పోతాయన్న భయంతో ఈ నాటకాలెందుకు?'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారకరామారావు, మంత్రి శ్రీధర్‌బాబును ప్రశ్నించారు. మంత్రి వ్యాఖ్యలపై స్పందిస్తూ, ఎక్స్ వేదికగా ఆదివారం ఆయన ట్వీట్ చేశారు. 'సిగ్గులేకుండా ఇంత నీతిమాలిన రాజకీయం ఎందుకు? మీరు ప్రలోభపెట్టి చేర్చుకున్న వాళ్లను మా వాళ్లు అని చెప్పుకోలేని మీ బాధను చూస్తే జాలి కలుగుతోంది. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు'అని ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# మహా ట్రైలర్ సిద్ధం



**ఖైరతాబాద్:** అశేష భక్తజనం పూజలందుకున్న శ్రీ సప్తముఖ మహాశక్తి గణపతి సాగర నిమజ్జనానికి తరలించేందుకు ఎస్టీసీ ట్రాన్స్‌పోర్ట్‌కు చెందిన ట్రైలర్ వాహనం శనివారం ప్రాంగణానికి చేరుకుంది. వెల్డింగ్ పనులు ప్రారంభమయ్యాయి. ట్రైలర్ పొడవు 75 అడుగులు, 11 అడుగుల వెడల్పు. 26 టైర్లు ఉన్న ఈ వాహనం 100 టన్నుల బరువు వరకు కూడా మోయగలదు. ఖైరతాబాద్ మహా గణపతిని నిమజ్జనానికి తరలించే వాహన సారథిగా నాగర్‌క ర్నూల్ జిల్లా గౌతంపల్లి గ్రామానికి చెందిన భాస్కర్‌రెడ్డి ఈసారి కూడా వ్యవహరించనున్నారు. 'మహా గణపతి బరువు 70 టన్నుల వరకు ఉంటుంది. నిమజ్జన సమయంలో ఎలాంటి పగుళ్లు రాకుండా నాలుగు లేయర్లుగా తయారీ చేశాం. 4 గంటల పాటు వర్షం వచ్చినా కరిగిపోదు. 7 గంటల్లో నీటిలో కరిగిపోతుంది' అని శిల్పి చిన్నస్వామి రాజేంద్రన్ తెలిపారు.



# తెలంగాణలో మొదటి కంటెయినర్ పాఠశాల సిద్ధం

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని బంగారుపల్లి గొత్తికోయగుంపు అటవీ ప్రాంతంలో ఉంటుంది. ఇక్కడ శాశ్వత నిర్మాణాలకు అటవీశాఖ అనుమతించదు. ఈ తండాలోని పిల్లలు సౌకర్యవంతంగా లేని ఓ గుడిసెలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. వచ్చే వారంలో మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# ఇంటర్‌సిటీ స్థానంలో వందే మెట్రో

## దేశంలో తొలి సర్వీసు నేడు ప్రారంభం
## అహ్మదాబాద్-భుజ్ మధ్య సేవలు, త్వరలో చెన్నై-తిరుపతి మధ్య..
## తదుపరి జాబితాలో సికింద్రాబాద్-విజయవాడ
## 12 కోచ్‌లు.. 1,150 సామర్థ్యంతో సీటింగ్



**హైదరాబాద్:** రెండు ప్రధాన నగరాల మధ్య నడిచే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్‌ల స్థానంలో వందే మెట్రో రైళ్లను తిప్పాలని రైల్వే శాఖ నిర్ణయించింది. వందేభారత్ రైలు సిరీస్‌లో మరో కొత్త కేటగిరీని ప్రారంభిస్తోంది. దేశంలోనే తొలి వందే మెట్రో రైలు సోమవారం పట్టాలెక్కుతోంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి 360 కి.మీ. దూరంలో ఉన్న భుజ్ నగరం మధ్య ఇది రాకపోకలు సాగిస్తుంది. ఇప్పటికే మరిన్ని వందే మెట్రో రైళ్లను సిద్ధం చేసిన రైల్వే శాఖ, త్వరలో వాటిని కూడా ప్రారంభించనుంది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి తొలి వందే మెట్రో రైలును తిరుపతితో అనుసంధానించాలని నిర్ణయించినట్టు తెలిసింది. చెన్నై-తిరుపతి మధ్య దీన్ని నడపనున్నట్లు సమాచారం. తదుపరి జాబితాలో వరంగల్ మీదుగా సికింద్రాబాద్-విజయవాడ రూట్ ఉంది.

### వందేభారత్ తరహాలోనే..

వందే మెట్రో కూడా వందేభారత్ రూపులోనే ఉండనుంది. బయటి నుంచి చూస్తే పెద్దగా తేడా ఉండదు. కానీ, లోపలి వ్యవస్థ మాత్రం కొంత భిన్నంగా ఉంటుంది. దీని సీటింగ్ పూర్తిగా వేరుగా ఉండనుంది. ముగ్గురు చొప్పున కూర్చునే వెడల్పాటి సీట్లను ఏర్పాటు చేశారు. సీట్ల మధ్యలో ప్రయాణికులు నిలబడి ప్రయాణించేందుకు వీలుగా లోకల్ రైళ్లలో ఉన్నట్టుగా రూఫ్ భాగంలో హ్యాండిల్స్ ఏర్పాటు చేశారు. ఈ రైళ్లలో 12 కోచ్‌లుంటాయి. మొత్తం 1,150 మంది కూర్చునేలా సీటింగ్ ఏర్పాట్లు ఉంటాయి. నిలబడి ప్రయాణించేవారితో కలుపుకొంటే మొత్తం సామర్థ్యం 3208 అవుతుంది. ఈ రైళ్లలో రిజర్వేషన్ వ్యవస్థ అమల్లో ఉండదంటున్నారు. అందుకే సీట్లకు నంబరింగ్ ఉండదు.

### 350 కి.మీ. నిడివి వరకు..

100 నుంచి 350 కి.మీ. దూరం ఉండే రెండు ప్రధాన నగరాలు/పట్టణాల మధ్య నడిచేలా ఈ రైళ్లను రూపొందించారు. వీటి గరిష్ట వేగం 110 కి.మీ. వీటిలో ప్రతి కోచ్‌లో రెండు చొప్పున టాయిలెట్లు ఉంటాయి. ఒకవైపు ఇండియన్ మోడల్, మరోవైపు వెస్ట్రన్ మోడల్ టాయిలెట్ ఉంటాయి. ఇవి పూర్తి ఏసీ రైళ్లు, భవిష్యత్తులో నాన్ ఏసీ రైళ్లను కూడా నడపనున్నట్టు సమాచారం.

### కనీస చార్జీ రూ.30

ఈ రైళ్లలో కనీస చార్జీ రూ.30. దూరాన్ని బట్టి గరిష్ట చార్జీ (350 కి.మీ.కు) రూ.445గా ఉండనుంది. సీసీ కెమెరాలు, ఎమర్జెన్సీ బటున్, నేరుగా లోకోపైలట్‌తో మాట్లాడేందుకు టాక్ బ్యాక్ యూనిట్, అగ్నిమాపక వ్యవస్థ, ఇన్ఫర్మేషన్ స్క్రీన్, ఫైర్ అలారమ్, దివ్యాంగుల టాయిలెట్, అనారోగ్యానికి గురైన వారికి స్ట్రెచర్ తదితరాలు రైల్లో ఉంటాయి.

## రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితులతో కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు



హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసం సమీపాన అభిమానులు ఏర్పాటు చేసిన గణేశుడి నిమజ్జనోత్సవానికి ముందు ఆదివారం గోత్ర నామంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఎంపీ రవిచంద్రతో కలిసి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, వారి సన్నిహితులు ముద్దు వినోద్,మరికల్ పోత సుధీర్ కుమార్,ఊసా రఘు, శ్రీనివాస్ రెడ్డి తదితర ప్రముఖులు కొబ్బరికాయలు కొట్టి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన అభిమానులు అందజేసిన గణనాథుడి లడ్డూ ప్రసాదాన్ని ఎంపీ రవిచంద్ర భక్తిప్రపత్తులతో స్వీకరించారు. ఈ సందర్భంగా పూజారి ప్రముఖులను శాలువాలతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికి గణేశుడి తీర్థ ప్రసాదాలు అందజేశారు. నిమజ్జన శోభాయాత్ర ఎంపీ వద్దిరాజు నివాస ప్రాంతం నుంచి వీఆర్సీ యూత్ మెంబర్స్ కృష్ణ, నవీన్, సాత్విక్, శ్రీను, రాజు,అనిల్, శేఖర్,ప్రసాద్, సల్మాన్ తదితరుల ఆటాపాటలు, కేరింతలు,చప్పట్లు"జై గణేశ జైజై గణేశ","జై బోలో గణేష్ మహారాజ్ కీ జై"అనే నినాదాలు,భక్తుల హర్షధ్వానాల మధ్య హుస్సేన్ సాగర్ వరకు కొనసాగింది.

## ఎంపీ వద్దిరాజుకు సత్కారం



హైదరాబాద్: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్రను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మాజీ ఎంపీ బీద మస్తాన్ రావు సన్నిహితులు నోబుల్ సురేష్,మట్టా రమేష్ లు శాలువాతో సత్కరించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని నివాసంలో ఆదివారం వారు ఎంపీ రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు.

## గణేష్ మండపంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ప్రత్యేక పూజలు



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 15( వాయిస్ టుడే) బోరబండ డివిజన్ సాయిబాబా నగర్ గణేష్ ఉత్సవ కమిటీ బోరబండ సాయిబాబా నగర్ లోని గణేష్ మండపానికి విచ్చేసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గణనాథుని పూజ నిర్వహించి అన్నదాన ప్రసాదంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు ఎం రమేష్ చైర్మన్ . A D మధు M. వెంకటేశ్వరరావు సుధాకర్ భరత్ రమేష్ జేమ్స్ నవీన్ నాయక్ . ప్రేమ్ నాయక్ లాలయ్య .ఓంకార్ టిఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్ .కృష్ణ మోహన్ .దేవమణి. బాబురావు. యూసుఫ్ పాల్గొన్నారు.



## వెంకటగిరిలో ఘనంగా లడ్డు వేలం పాట

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే): యూసఫ్ గూడా డివిజన్ వెంకటగిరి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో నవరాత్రుల సందర్భంగా నెలకొల్పిన శ్రీ గణనాథుని లడ్డు వేలంపాట జరిగింది, వేలంపాటలో స్థానిక వెంకటగిరి నివాసి (బిజెపి సీనియర్ నాయకులు ఆలయ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ) బడుగు సతీష్ 50516/ రూపాయలకు లడ్డును కైవసం చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ K. సుదర్శన్ రావు, అధ్యక్షులు M. నర్సింగ్ రావు, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం యాదవ్, ఉపాధ్యక్షులు చారి, ట్రెజరర్ రామాంజనేయులు ఆర్గనైజింగ్ సెక్రటరీలు వేణుగోపాల్, నారాయణ కమిటీ సభ్యులు బసవరాజ్, వెంకటేష్ ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్, సందీప్ శర్మ ఏ సురేందర్ యాదవ్ కంకర కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 15( వాయిస్ టుడే) బోరబండ లోనీ నాట్కో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, రాజ్యసభ సభ్యుడు కే లక్ష్మణ్. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. ఆహారపు అలవాట్లు మార్చుకోకపోతే అనారోగ్యాల బారిన పడటం ఖాయమన్నారు. పాతకాలం నాటి ఆహార పలవట్లైన సజ్జలు, జొన్నలు, రాగులు వంటి పౌష్టిక ఆహారాలను తీసుకోవాలని ఆయన సూచించారు.

డాక్టర్ కే లక్ష్మణ్ మాట్లాడుతూ స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 22 ఏళ్లుగా వైద్య సేవలు అందిస్తున్నామని, నేడు గుండె, నరాలు, ఊపిరితిత్తులు, జీర్ణ కోసం వంటి వ్యాధులకు ఉచిత కన్సల్టెన్సీ తో పాటు మందులు కూడా ఇస్తున్నామన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఎవరికివారు వ్యక్తిగత శ్రద్ధ వహించాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్య అతిథి యం వెంకయ్య నాయుడు( భారత 13వ ఉపరాష్ట్రపతి )ఆత్మీయ అతిథి డాక్టర్ డి నాగేశ్వరరావు రెడ్డి (ఏఐజి హాస్పిటల్ చైర్మన్ )డాక్టర్ కే లక్ష్మణ్ (పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ) విచ్చేసి వైద్య శిబిరం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ప్రజలు విచ్చేసి తమకున్న వైద్యం చూపించుకోవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో దీపక్ రెడ్డి స్వర్ణ భారతి రావు అట్లూరి రామకృష్ణ కుంబలా గంగారాజు. కోట వెంకటేశ్ ప్రేమ్. శ్రీధర్ .మన్మధ లక్ష్మణ్ లక్ష్మి ఇతర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పల్ రోడ్డు బాగు చేయడంతో తప్పనున్న ట్రాఫిక్ సమస్యలు: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### ఎన్నో యేండ్ల నుండి రోడ్డు సరిగా లేక అవస్థలు పడుతున్న ప్రజలు

### ట్రాఫిక్ సిఐ కృషి ఫలించింది



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఎన్నో యేండ్ల నుండి రోడ్డు సరిగా లేక అవస్థలు పడుతున్న ప్రజలు ఎమ్మెల్యే ఆదేశాలతో ఉప్పల్రోడ్డు వేయడంతో ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. ఉప్పల్ మెయిన్ రోడ్డు పాడవడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడి పలు ఇబ్బందులకు గురైన ట్రాఫిక్ పోలీసులు ఎంతో సతమతమవుతుండే వారని, ఈ విషయాన్ని ట్రాఫిక్ సిఐ మాధవి లత పలుసార్లు అధికారులకు, ఎమ్మెల్యేకు విన్నవించుకున్నట్లు తెలిసింది. దీంతో ఆమె కృషి కూడా ఫలించింది. ఒక దశలో తన స్వంత నిధులతో కూడా రోడ్డు వేయించడానికి సిద్ధపడ్డ ఎమ్మెల్యే. వెంటనే స్పందించిన అధికారులు రంగలోనికి దిగి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో ఉప్పల్ మెయిన్ రోడ్ గుంతలతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం లేకుండా ఉండాలని అధికారులు రోడ్డు బాగుచేయడం జరిగింది. అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రోడ్డు బాగు చేయాలని కోరడం అనేక సార్లు రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు.అప్పటి నుండి పట్టుదలతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులతో మాట్లాడి చివరకు రోడ్డు బాగు చేయడం జరిగింది.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాడే సంఘం టీడబ్ల్యూజేఎఫ్

### రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

### ఘనంగా కరీంనగర్ జిల్లా మహాసభ



హైదరాబాద్, సెప్టెంబర్ 15: సమాజంలో భాద్యత గల పౌరులుగా జర్నలిస్టులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. అదే సమయంలో జర్నలిస్టులపై జరిగే దాడులను ఐక్యంగా ఎదుర్కొంటూ హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం కరీంనగర్ పట్టణంలోని ఎల్ ఐసీ ఏజెంట్స్ భవన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా నాల్గవ మహాసభ ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ప్రత్యామ్నాయ యూనియన్ టీడబ్ల్యూజేఎఫ్ అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూనే, జనం సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యంలో ప్రధాన భూమిక పోషిస్తున్న జర్నలిస్టులు తమ హక్కుల కోసం సంఘటితంగా ఉండాలని అన్నారు. నిరంతర అధ్యయనం, ప్రజా సమస్యలపై కథనాలు అందిస్తూ సమాజంలో తమకంటూ స్థానం పొందాలని ఆయన సూచించారు.రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పదేళ్లుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉన్నాయని, గత ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేశాయని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను ఇప్పటికే కొత్త ప్రభుత్వానికి విన్నవించామని, ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది మాసాలు గడిచినా పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, పెన్షన్ స్కీం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఫెడరేషన్ పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న ఇతర జర్నలిస్టు సంఘాలకు ప్రత్యామ్నాయం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అని, జర్నలిస్టుల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం ఇదేనని అన్నారు. కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రభుత్వంలో పదవులు పొంది పాలకులకు తలొగ్గుతూ జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తున్నాయని, పదవులు, పైరవీల కోసం జర్నలిస్టులను పావులుగా వాడుకుంటున్నారని విమర్శించారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తిచేసి హక్కుల సాధన కోసం పోరాటానికి సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ నివేదిక సమర్పించారు. మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం, పెన్షన్ స్కీం వంటి డిమాండ్ల సాధనకు ఐఎఫ్ డబ్ల్యూజే దేశవ్యాప్తంగా పోరాటం చేస్తుందన్నారు. ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, టీడబ్ల్యూజేఎఫ్ సంఘం ఏ ప్రభుత్వానికి,ఏ పార్టీకి అనుకూలం,అనుబంధం కాదని, కేవలం జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా పనిచేస్తుందని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిగ రఘు, కార్యదర్శులు రాజశేఖర్, బిక్షపతి, జాతీయ కౌన్సిల్ సభ్యులు కుడుతాడి బాపురావు,యూసుఫ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయ్, మహేష్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గం ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్, మాజీ మేయర్ రవీందర్ సింగ్, ప్రముఖ వైద్యులు బీ ఎన్ రావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ గాంధీ విగ్రహం వద్ద ఉప్పల్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండపంలో ప్రత్యేక పూజ నిర్వహిస్తున్న టిడిపి రాష్ట్ర నాయకులు, మేడ్చల్ జిల్లా టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు కందికంటి అశోక్ కుమార్ గౌడ్‌తో వారి కుటుంబ సభ్యుల దృశ్యం.
- ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## పానీ పూరి కోసం బయటికి వెళ్లిన వ్యక్తి అదృశ్యం!



వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 15 మేడిపల్లి : మేడ్చల్ జిల్లా, మేడిపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని వ్యక్తి అదృష్టమైన సంఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లి కి చెందిన మాలోతు పవన్ తన తమ్ముడు (21) ఆదివారం సాయంత్రం పానీపూరి తిందామని ఇంట్లో నుంచి బయటకు వెళ్ళాడు తిరిగి ఇంటికి రాకపోవడంతో అన్న పవన్ మేడిపల్లి పోలీసులను ఆశ్రయించగా మేడిపల్లి సిఐ ఆర్ గోవిందరెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేస్తుంతున్నమని తెలిపారు.

## వివిధ కాలనీలలో గణనాథుడి పూజలో పాల్గొన్న శ్రీలత బద్రు నాయక్

### పూజా కార్యక్రమంలో పాల్గొన్న పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి



వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 15 మేడిపల్లి : ఆదివారం వినాయక నవరాత్రుల్లో భాగంగా జరుగుతున్న గణనాథుడి పూజా కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దుర్గ ఆహ్వానం మేరకు బాలాజీ ఎంక్లేవ్ లో జరిగిన గణనాథుడి పూజా కార్యక్రమంలో హాజరవడం జరిగింది, పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్ రెడ్డి అన్న ఆహ్వానం మేరకు వెంకటరమణ కాలనీలో జరిగిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణనాథుడిపూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.అలాగే కార్పొరేటర్ తుంకుంట్ల ప్రసన్న లక్ష్మిశ్రీధర్ రెడ్డి ఆహ్వాన మేరకు పి.ఎన్.టి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న గణనాథుడి పూజా కార్యక్రమం కి హాజరవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజరాజు ఆహ్వానం మేరకు బుద్ధ నగర్ లోని వినాయకుడి నవరాత్రి పూజ కార్యక్రమానికి హాజరవడం జరిగిందని అదేవిధంగా యువ చైతన్య యువజన సంఘం కమిటీ ఆహ్వానం మేరకు కమలానగర్ లో జరుగుతున్న వినాయకుని నవరాత్రి ఉత్సవాలకు హాజరవడం జరిగింది. అదేవిధంగా ఓం విహారిక కాలనీలో జరుగుతున్న వినాయక నవరాత్రుల పూజా కార్యక్రమాలకు, ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆహ్వానం మేరకు వినాయక నవరాత్రి ఉత్సవాల పూజా కార్యక్రమానికి హాజరవ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మేడిపల్లి వీరాంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలత బద్రూనాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మజర్, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నందిత గౌడ్, మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అంజమ్మ, పాండురంగారెడ్డి, రాధాకృష్ణ, శ్రీనివాస్ కురుమ, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కమిషనర్ సాబ్ ... జరా దేకోనా... అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోండి..!

### రెచ్చిపోతున్న అక్రమ షెడ్ ఓనర్స్..!

### వీళ్లకు పర్మిషన్లు రూల్స్ వర్తించవా కమిషనర్ గారు..?

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 15 మేడిపల్లి : అక్రమ షెడ్ నిర్మాణాల పై పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రెండు నోటీసులు జారీ చేసిన సెలవు రోజులు కావడంతో ఓ నాయకుడి అండ దండాలతో దర్జాగా కట్టుకోవడం జరుగుతుంది. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ వరంగల్ జాతీయ హైవే మెయిన్ 13వ డివిజన్ భాంటీయా షోరూం అనుకొని యదేచ్ఛగా భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలు కాసులు ఇస్తే అనుమతులతో పనిలేదు.ఎలాంటి నిర్మాణమైన చక చక కానియేచ్చు.ఫిర్యాదులు వస్తే మాత్రం మా దృష్టికి రాలేదు పరిశీలిస్తాం అంటూ బుకాయిస్తారు. భవిష్యత్తులో తమకు ఎలాంటి ఇబ్బంది రావద్దు అనే దూరదృష్టితో అక్రమ షెడ్ నిర్మాణాలకు నోటీసులు జారీ చేసి మమా అనిపిస్తారు. చర్యలు ఏవి..? అని ప్రశ్నిస్తే మాత్రం నోటీసులు ఇచ్చాం, టాస్క్ ఫోర్స్ కు తెలియజేశాం,ఇక మా చేతులో ఏమీ లేదు అంటూ తప్పించుకుంటారు. కానీ నిరుపేదలు బలహీనులపై మాత్రం ప్రతాపం చూపించి ముందు వెనుక చూడకుండా కూల్చివేతలు చేయిస్తారు.ఇది పీర్జాదిగూడ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు చేస్తున్న నిర్వాహకం.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణాదారుల పై,అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం, 16 సెప్టెంబరు 2024

# కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో మంత్రి సీతక్క పాల్గొని ప్రత్యేక పూజలు



కూకట్‌పల్లి :సెప్టెంబర్ 15(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్ బి డీమార్ట్ రోడ్ లో గణేష్ గ్రౌండ్ లోకి ఫిఫ్త్ ఫేస్ అసోసియేషన్ సభ్యులు అన్నదాన కార్యక్రమానికి మన తెలంగాణ మంత్రి ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ధనసరి అనసూయ (సీతక్క) అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల మైఖేల్, రేష్మ, దిండి అరవింద్ రెడ్డి, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, శేషగిరి నాయుడు, మరియు అసోసియేషన్ సభ్యులు ప్రవీణ్ కుమార్, చైతన్య వర్మ, తదితరులు మహిళలు భారీ ఎత్తున తరలి వచ్చిన తరలివచ్చారు.. పాల్గొన్నారు మహిళలు భారీ ఎత్తున తరలి వచ్చిన తరలివచ్చారు..

## ఔదార్యం చాటుకున్న బట్టు శ్రీనివాస్
### పేద కుటుంబానికి ఆర్థిక సాయం



యాచారం సెప్టెంబర్15 (వాయిస్ టుడే) నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం యాచారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చి తన ఔదార్యాని చాటుకున్నారు. మాల్ గ్రామానికి చెందిన హనుమంతుల శివ కుమార్ గత వారం రోజుల నుండి ఆరోగ్యం సరిగా లేక బాధ పడుతున్న విషయం తెలుసుకున్న బట్టు శ్రీనివాస్ వాళ్ళ కుటుంబాన్ని పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని ఇచ్చి, కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపి కుటుంబ సభ్యులకు పధిహేను వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బట్టు శ్రీనివాస్ మాట్లాడుతు అన్ని విధాలుగా హనుమంతుల శివ కుటుంబాన్ని ఆదుకుంటామని వారికి హామీ ఇచ్చారు. మాల్ గ్రామంలో ఉన్న ప్రజలందరికీ తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా బట్టు శ్రీనివాస్ పునరుద్ఘాటించారు. దీంతో హనుమంతుల శివ కుటుంబ సభ్యులు బట్టు శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల జహంగీర్, విహెచ్పిఎస్ అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్, హైస్కూల్ చైర్మన్ గుడుగుంట్ల కృష్ణ, గెనమోని పెదులు, హనుమంతుల శివ కుమార్, హనుమంతుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూములో చెట్లను నరికిన అక్రమార్కులు



ఇబ్రహీంపట్నం: సెప్టెంబర్15 (వాయిస్ టుడే) వేణుగోపాలస్వామి దేవాలయం భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా చెట్లను నరకడం జరుగుతుందని మాజీ సర్పంచ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం, రాయపోలు గ్రామంలో కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు తీసుకోకుండా దేవాలయ భూములలో ఉన్న చెట్లను అక్రమంగా నరికి వాటిని సొమ్ము చేసుకోవడం జరుగుతుందని గ్రామ మాజీ సర్పంచ్ బల్వంత్ రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫారెస్ట్ అధికారులను కోరడం జరుగుతుందని అన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలి

**బి.జె.పి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎన్. గౌతంరావు**



అంబర్ పేట, సెప్టెంబర్ 15( వాయిస్ టూ డే): ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని బి.జె.పి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎన్. గౌతంరావు పిలుపునిచ్చారు. బాగ్ అంబర్పేట డివిజన్ డీడీ కాలనీ వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీమతి భారతి శ్రీవారి ఆర్థిక సహాయంతో దివ్యాంగురాలు సిందుజా(15)కు గౌతంరావు వీల్ చెరు అందచేశారు. ఈ సందర్భంగా గౌతంరావు మాట్లాడుతూ భాగ్యనగర్ గణేశ్ సమితి ఆధ్యాత్మిక, సేవా, సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. వీటిని మరిన్ని నిర్వహించి ఆర్థికంగా వెనుకబడిన వారికి అన్ని విధాల అండగా ఉండాలని ఆయన కోరారు. బి.జె.పి రాష్ట్ర నాయకుడు పి.గోవర్ధన్రెడ్డి, రమేశ్, భారాస రాష్ట్ర సీనియర్ నాయకుడు మిర్యాల రవీందర్, హరినాయక్, సురేశ్ గౌడ్, తారక మల్లేశ్, ప్రముఖ విద్యా సంస్థ అధిపతి జి.భాస్కరెడ్డి పాల్గొన్నారు.



## గణనాథుని దర్శించుకున్న ప్రముఖులు
### వినాయక మండపం వద్ద ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): వినాయక చవితిని పురస్కరించుకొని సీతాఫల్మండి డివిజన్ రామాలయం పక్కన వీధిలో శ్రీరామ్ సేన అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని ప్రముఖులు భక్తులు తరలివచ్చి దర్శించుకుంటున్నారు. స్థానిక కార్పొరేటర్ శ్యామల హేమ, కొంతం దీపిక, సునీత శేఖర్ యాదవ్, ఏసిపి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందం విజయకుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అంబాల రాజేశ్వరరావు వారిని సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రతిరోజు సాయంత్రం నుండి రాత్రి వరకు జరిగిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు దాండియా ఎంతో ఆకట్టుకున్నాయి. దీనితో ప్రాంతమంతా భక్తి ప్రవాహం సంచరించుకుంది. గణనాథుని దర్శించుకున్న వారిలో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నాగపూర్ సికింద్రాబాద్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభం






సికింద్రాబాద్, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): భారతీయ రైల్వేలకు గర్వ కారణమైన వందే భారత్ రైలు సేవ, నాగ్‌పూర్ (మహారాష్ట్ర) సికింద్రాబాద్ (తెలంగాణ) మధ్య నేడు రైలు తన తొలి ప్రయాణాన్ని ప్రారంభించనుంది. భారత ప్రధానీ నరేంద్ర మోడీ వర్చువల్ గా జెండా ఊపి రైలు ను ప్రారంభం చేయనున్నారు. ఈ రైలు రెగ్యులర్ సర్వీసును సెప్టెంబర్ 19 నుండి నడపడానికి రైల్వే సిద్ధంగా ఉందనీ అధికార వర్గాలు తెలిపాయి.ఈ రైలు నాగ్‌పూర్ సికింద్రాబాద్ మధ్య 585 కిలో మీటర్ల దూరాన్ని 7 గంటల 15 నిమిషాల్లో చేరుకుంటుందనీ, రైలులో 2 ఎగ్జిక్యూటివ్ క్లాస్ కోచ్‌లు, 18 చైర్ కార్ కోచ్‌లు మొత్తం 1440 సీట్లు ఉంటాయి. ఈ రైలులో ప్రయాణికులు నాగ్‌పూర్, బల్హార్షా ఇతర పట్టణాల నుండి సికింద్రాబాద్ చేరుకోవడానికి పగటిపూట ప్రయానించేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. రైలు నంబర్ 20101 నాగ్‌పూర్ – సికింద్రాబాద్: నాగ్‌పూర్ నుండి ఉదయం 05.00 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం 12.15 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నంబర్ 20102 సికింద్రాబాద్ – నాగ్‌పూర్: సికింద్రాబాద్ నుండి మధ్యాహ్నం 13.00 గంటలకు బయలుదేరి రాత్రి 20.20 గంటలకు నాగ్‌పూర్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైలు సేవాగ్రామ్ , చంద్రాపూర్ , బల్హార్షా , రామగుండం మరియు కాజీపేట రైల్వే స్టేషన్లలో ఇరువైపు ప్రయాణాలలో ఆగుతుందనీ అధికార వర్గాలు తెలిపాయి.

## శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌రావును కలసి కృతజ్ఞతలు తెలిపిన పీఏసీ కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి, సెప్టెంబర్15 (వాయిస్ టుడే) ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ (పీఏసీ) గా నియమితులైన శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి ప్రత్యేక కృతజ్ఞతలు పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అభినందించారు. కొత్త బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాక్షించారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి నాకు పీఏసీ చైర్మన్ అవకాశం కలిపించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు, ఐటీ ,శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృత్ఙతలు తెలిపారు.పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. నాపై ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్థానని గాంధీ తెలిపారు.




## టీపీసీసీ నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకార మహోత్సవనికి తరలిన కాంగ్రెస్ దళం

కూకట్ పల్లి, సెప్టెంబర్ 15(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో బాలానగర్ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు తరలి వెళ్లారు. భారీ ర్యాలీతో గన్ పార్కుకు బయలుదేరి, అనంతరం అక్కడి నుండి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తో పాటుగా పాదయాత్రగా వెళ్లి గాంధీభవన్ లో జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు.



## మట్టి వినాయకులను పూజిద్దాం.. పర్యావరణంను పరిరక్షిద్దాం
### మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీకాంత్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 15(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండా ఎంఏ నగర్, సాయి జ్యోతి నగర్, కాలనీలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వినాయక మండపల వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో కాలనీ వసూలు మండపాల నిర్వాహకులతో వాసులతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నదిగడ్డ తండా వాసులు స్వామి నాయక్, లకపతి నాయక్, తిరుపతి నాయక్, గోపి నాయక్,అబ్రహం, కమలాకర్, సుధాకర్, మాన్య, నారాయణ, బాలు నాయక్, సచిన్, లక్ష్మణ్ నాయక్, ఎమ్మే నగర్ వాసులు రాజు గౌడ్ , విజయ్ ముదిరాజ్, వాటర్ రాజు, శివ ముదిరాజ్, వేణు,ప్రకాష్ దిలీప్, చింటూ,సందీప్ ,గౌతమ్ అనిల్ ముధిరాజ్, భీమరాజు, వినోద్, సాగర్, రమణ ,టైల్స్ శ్రీను, ప్రశాంత్,క్రాంతిముధిరాజ్ , మల్లారెడ్డి, "సాయి జ్యోతి నగర్ వాసులు" మాధవరం గోపాల్ రావు, రాజు, ప్రకాష్ రెడ్డి, దర్మేందర్, రజాక్, చిన్నం చౌదరి,ప్రతాప్ రెడ్డి, రామచందర్, యాసిన్ మరియు తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ నల్లచెరువు వద్ద గణేష్ నిమజ్జనాల కోసం ఏర్పాటుచేసిన కొలనులను రాచకొండ సిపి సుధీర్ బాబు ఆదివారం రోజు అకస్మికంగా తనిఖీ చేస్తున్న దృశ్యం.

– ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## గణపతి మండపాలలో అన్నప్రసాద వితరణ కార్యక్రమలలో పాల్గొన్న కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్

శేరిలింగంపల్లి : సెప్టెంబర్ 15(వాయిస్ టుడే) వినాయక చవితి గణపతి నవరాత్రులు సందర్భాన్ని పురస్కరించుకుని, కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్, మార్తాండ్ నగర్, రాజా రాజేశ్వరి నగర్ కాలనీ, పార్క్ అవెన్యూ, శ్రీరామ్ నగర్ కాలనీ, ఓల్డ్ పీజేఆర్ నగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపలకు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ గణనాధుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి కలగాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నానని కార్పొరేటర్ హమీద్ పటేల్ తెలిపారు.



# ఆకట్టుకుంటున్న రామ్‌నగర్ కా రాజా



రాంనగర్:– సెప్టెంబర్ 15బీ( వాయిస్ టూ డే) రాంనగర్ లోని త్రిశూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 25రాంనగర్ లోని త్రిశూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్న గణపతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి ఈసారి ప్రత్యేకంగా సుబ్రమణ్య స్వామి వినాయకుడికి పట్టాభిషేకం చేస్తున్న తరహాలో పెట్టిన ప్రతిమ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది తమ వినాయకుడికి రాంనగర్ కా రాజా పేరు పెట్టామని చెప్పారు తమ వినాయకుని చూసేందుకు నిత్యం నగరం నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నిర్వాహకులు దినేష్ రాజు సాయి నరేందర్ రఘు శివ మనీ లు మాట్లాడుతూ తమ వినాయకుడు కి ఈనెల 17వ తేదీన మంగళవారం ఘనంగా నిమజ్జన ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ ఊరేగింపులో పూణే బ్యాండ్ తో పాటు మన సంస్కృతి సంప్రదాయాల ప్రకారం కళాకారుల వేషధారణలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ నిమజ్జనం వేడుకల్లో భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్న గణపతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి ఈసారి ప్రత్యేకంగా సుబ్రమణ్య స్వామి వినాయకుడికి పట్టాభిషేకం చేస్తున్న తరహాలో పెట్టిన ప్రతిమ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది తమ వినాయకుడికి రాంనగర్ కా రాజా పేరు పెట్టామని చెప్పారు తమ వినాయకుని చూసేందుకు నిత్యం నగరం నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు నిర్వాహకులు తెలిపారుఈ సందర్భంగా అసోసియేషన్ నిర్వాహకులు దినేష్ రాజు సాయి నరేందర్ రఘు శివ మనీ లు మాట్లాడుతూ తమ వినాయకుడు కి ఈనెల 17వ తేదీన మంగళవారం ఘనంగా నిమజ్జన ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ ఊరేగింపులో పూణే బ్యాండ్ తో పాటు మన సంస్కృతి సంప్రదాయాల ప్రకారం కళాకారుల వేషధారణలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ నిమజ్జనం వేడుకల్లో భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.



## జిట్టా బాలకృష్ణారెడ్డి సంతాప సభలో పాల్గొన్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– భువనగిరి పట్టణం సాయి కన్వెన్షన్ లో తెలంగాణ ఉద్యమ నేత స్వర్గీయ జిట్టా బాలకృష్ణ రెడ్డి సంతాపసభలో హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు పాల్గోని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మాజీ మార్కెట్ చైర్మన్,పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్మజాల గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామంలో వాటర్ ప్లాంట్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసినటువంటి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు డప్పులు,కోలాటాలతో గ్రామస్థులు పెద్ద ఎత్తున్న స్వాగతం పలికారు. అనంతరం వెల్మజాల గ్రామంలోని,చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు,పలు వినాయకుడి మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత గుండాల మండలంలోని మాసాన్ పల్లి,రామారాం,గుండాల మండల కేంద్రంలో పలు వినాయకుడి మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించి.. వారికి అండగా ఉంటానని అభయం

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజి పేట గ్రామంలో పలు బాధిత కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన ఐలా కరుణాకర్ అనారోగ్యంతో మృతిచెందగా అతడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన తాజా మాజీ వార్డు సభ్యుడు పెండ్యాల సాయికుమార్ గుండె పోటుతో మృతి చెందగా అతడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన ఐలా కుమార్ అనారోగ్యంతో బాధపడుతుండగా అతడి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోని ధైర్యంగా ఉండాలని తెలిపారు. శారాజిపేట పేట గ్రామానికి చెందిన దూడల శ్రీను రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ధైర్యంగా ఉండాలన్నారు.



## నిండుకుండలా మిడ్ మానేరు జలాశయం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 15: బోయినపల్లి మండలం మాన్వాడ వద్ద గల శ్రీ రాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్టులో నీటిమట్టం 26.12 టీఎంసీలకు చేరినట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. ఎస్సారెస్పీ నుంచి వరద కాలువ ద్వారా 14,550 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతుండగా.. అన్నపూర్ణ రిజర్వాయర్కు 6400 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోందని తెలిపారు.



## ఏఐసీసీ లేబర్ సెల్ చైర్మన్, డా.గౌంగళ్ళ సంజీవరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సప్పిడి భాస్కర్

### ప్రెసిడెంట్ టీపీసీసీ లేబర్ సెల్ కూకట్‌పల్లి నియోజకవర్గం

కూకట్ పల్లి, సెప్టెంబర్ 15(వాయిస్ టుడే) ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, ఐఎన్టీయుసీ ఇంటర్నేషనల్ ట్రేడ్ యూనియన్ కాన్ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్. మాజీ రాష్ట్ర మంత్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ , మరియు మాజీ రాజ్యసభ సభ్యులు, ఏఐసీసీ లేబర్ సెల్ చైర్మన్, డా..గౌంగళ్ళ సంజీవరెడ్డి ని ఆర్ ప్రకాష్ గౌడ్ (చైర్మన్ –టిపిసిసి లేబర్ సెల్) గౌంగళ్ళ సత్యజీత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీతో పాటు సప్పిడి భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. భాస్కర్ మాట్లాడుతూ కార్మిక సంఘం డా..గౌంగళ్ళ సంజీవరెడ్డి ప్రతినిధిగా చేసిన సేవలు వారి జీవితం మార్గదర్శకత్వం, నిజంగా స్ఫూర్తి దాయకం వారి మద్దత్తు కార్మికుల లక్ష్యాలను, సవాళ్ళను సాధించడంలో సహాయపడుతుందని, వారిని కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీ కార్మిక నాయకులు భాస్కర్ రెడ్డి,ఆయిల శ్రీధర్ గౌడ్,సుజిత్ గాంధీ పాల్గొన్నారు.



## పాపిరెడ్డి నగర్ లంభోధరుడికి సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక పూజలు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 15(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 3 సి బ్లాక్, 4సి బి బ్లాక్,7బి బ్లాక్, 8సి బ్లాక్, 9సి బ్లాక్,15 మరియు 16 సెంటర్ రోడ్డు, మరియు 17సి బ్లాక్ రోడ్డులలో స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాల వద్ద ముఖ్య అతిథులుగా పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరై పూజలో పాల్గొని అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డిని పలు నాయకులను వినాయక మండప నిర్వాహకులు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మహా గణపతి స్వామి ప్రజలను చల్లగా ఆయురారోగ్యాలతో ఉండేలా ఆశీర్వదించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చర్ల రామకృష్ణా రెడ్డి, గడ్డం రాజేశ్వర రెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, మాయ రాజయ్య, దొడ్ల రామిరెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, తడికల రాజి రెడ్డి, వావిళ్ల బగ్గయ్య, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, మాయ బాలనర్శయ్య, రాజనరసింహ రెడ్డి, వీరన్న, కర్ల తిరుపతి రెడ్డి, రమేష్ యాదవ్, చర్ల సత్యనారాయణ రెడ్డి,శమల్లేశ్ యాదవ్, శరత్ రెడ్డి, డాకూరి అక్కిరెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, చంద్రయ్య, ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఎల్లారెడ్డి, అరుణ్ పంతులు, ప్రభాకర్ రెడ్డి, యాదగిరి మేస్త్రి, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ చారి, రోడ్ల మహేందర్ రెడ్డి, పాండు, కరుణాకర్ రెడ్డి, యాదగిరి వడ్డెర, మల్లా రెడ్డి, జగన్, రవీందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, సంపత్ రెడ్డి, నరహరి, వెంకట్ రెడ్డి, సాయి బాబా, శ్రీ కాంత్, రామకృష్ణా రెడ్డి, రెడ్డి శ్రీ కాంత్, సందీప్ గుప్త, రాజు చారి, వెంకట్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మల్లికార్జున్, విశాల్, రవి, చెంగన్న, లక్ష్మమ్మ యాదవ్, పద్మ,శీలత, సులోచన నాయకులు మరియు వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

# భువనగిరి చెరువులో గణేష్ నిమజ్జనాలను ఆనందోత్సవాలతో జరుపుకోవాలి

### భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– గణేష్ నిమజ్జనం ఉత్సవ కార్యక్రమాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని, భక్తులు గణేష్ ల నిమజ్జనాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని బోనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. అలాగే ఉత్సవ కమిటీ సభ్యులు అందరూ కలిసి గణేష్ నిమజ్జోత్సవ కార్యక్రమానికి జరుగుతున్న పనులన్నీ కూడా పర్యవేక్షించారు. ఉత్సవ కమిటీ సభ్యులను,ఘన గణపతి మండపాల బాధ్యులను ఉద్దేశించి భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మన బోనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గణనాధుని నిమజ్జనోత్సవ కార్యక్రమ ఏర్పాట్లు ఒకరోజు ముందుగానే పూర్తి చేసినా మనీ,భక్త భజన మండలి సభ్యులందరూ కూడా తెలియజేస్తున్నామన్నారు. అలాగే ఆదివారంరోజు బోనగిరి పట్టణంలో 34 వినాయక విగ్రహాలు నిమజ్జనం జరుగుతోందని,అట్టి వినాయకుల నిమజ్జనోత్సవం కార్యక్రమం లో భాగంగా మండపాల నుండి గణనాధులను తీసి ట్రాక్టర్ల పై పెట్టడానికి రెండు క్రేన్లను ఎంగేజ్ చేయడం జరిగిందన్నారు. అలాగే పెద్ద చెరువులో కూడా హెవీ క్రైన్లను ఏర్పాటు చేయడం కూడా జరిగిందని, ఒకరోజు ముందుగానే పూర్తిచేసిన మా మున్సిపల్ కమిషనర్కీ, అలాగే సిబ్బంది కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. భువనగిరి పట్టణంలో ఉన్న యువకులందరూ, హిందూ బంధువులు, యువకులు అందరూ కూడా పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరం కలిసి పెద్ద ఎత్తున సంతోషంగా గణనాధుని నిమజ్జనోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన బోనగిరి పట్టణ ప్రజలను కోరారు. ఈ గణనాధుని పండుగకు బోనగిరి పట్టణంలోని మెయిన్ రోడ్ లో ఉన్న అన్ని చెట్ల యొక్క మండలను అలాగే క్రిందికి ఉన్న వైర్లను కూడా సెట్ చేయడం జరిగిందని, వినాయక నిమజ్జనంలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనిచేయాలని చెప్పిన ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది గల వద్దు అని ఏక లక్ష్యంతో పనిచేస్తున్నామని ఆయన పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి అడ్వైజర్లు సుర్వి శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ నరసింహ చారి ఉత్సవ కమిటీ అధ్యక్షులు రత్నపురం, శ్రీశైలం,అలాగే కావ్య నాగరాజు బెల్లంకొండ చందు, బండారు జగదీష్, పాములపర్తి లక్ష్మీనారాయణ ఇంకా కొంతమంది ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– హైదరాబాద్ గాంధీ భవన్ లో ఆదివారంరోజు మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య,బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కృషి చేస్తారని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.



## కౌండిన్య యువజన గౌడ సంఘం నూతన కార్యవర్గం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 15: బోయినపల్లి మండలం తడగొండ గ్రామ కౌండిన్య యువజన గౌడ సంఘం ఎల్లమ్మ ఆలయం వద్ద సమావేశం ఏర్పాటు చేసి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగ ఉయ్యాల బాలాజీ గౌడ్, ఉపాధ్యక్షులు ఉయ్యాల నవీన్ కుమార్ గౌడ్, క్యాషియర్ చింతలకోటి మహేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి నాగుల ప్రశాంత్ గౌడ్, సంయుక్త కార్యదర్శి ఉయ్యాల బాలరాజు గౌడ్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వారు మాట్లాడుతూ సంఘం కృషికి మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యవర్గ సభ్యులు నాగుల పరుశరాములు గౌడ్, రంగు నరేష్ గౌడ్, బొడిగ నవీన్ గౌడ్, చింతల కోటి పరుశరాములు గౌడ్ , చింతలకోటి మధు గౌడ్,కాసారపు మహేష్ వర్ధన్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## విగ్నేశ్వరుడిని దర్శించుకున్న మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 15: బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో విగ్నేశ్వరుని దర్శించుకున్న మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్. తడగొండలో స్టార్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన విగ్నేశ్వరునికి మాజీ ఎంపీటీసీ ప్రత్యేక పూజలు చేశారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంట బాగా పండాలని కోరారు. ఈ సందర్భంగా భక్తులు నవరాత్రులు గణనాథుని భక్తి శ్రద్ధతో పూజించలన్నారు. గ్రామానికి గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మొక్కున్నారు. ఉయ్యాల నవీన్, యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కొనసాగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు పలు మండపాల్లో అన్నదానాలు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 15: వినాయక నవరాత్రులను పురస్కరించుకొని బోయినపల్లి మండల కేంద్రంలోని శ్రీనగర్ కాలనీలో వినాయక మండపం వద్ద వద్ద వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి 108 రకాల పిండి పదార్థాలు నైవేద్యం సమర్పించారు. అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలో శ్రీనగర్ వినాయకునికి 108 రకాల పిండి పదార్థాలతో నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. స్కూల్ అడ్డా వద్ద అలాగే గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్సై పృథ్వీధర్ గౌడ్

ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనాన్ని చేపట్టాలి



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 15: బోయిన్పల్లి మండలంలో తొమ్మిది రోజులపాటు విశేష పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జనం కార్యక్రమం సోమవారం జరగనుండగా బోయినపల్లి ఎస్సై పృథ్వీధర్ గౌడ్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు మండలంలోని కొదురుపాక వద్ద రాజరాజేశ్వర జలాశయం, విలాసాగర్ చెరువు, బోయినపల్లి మండల కేంద్రంలోని చెరువులను పరిశీలించి అధికారులకు పలు సూచన చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తొమ్మిది రోజులు పాటు ఎంతో భక్తిశ్రద్ధలతో గణనాథునికి పూజలు చేశారని అదే భక్తిశ్రద్ధలతో నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కోరారు ఎలాంటి డీజేలకు అనుమతులు లేవని అన్నారు ఆయన వెంట ఏఎస్ఐ మోతిలాల్, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య తో పాటు రెవెన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## గణేష్ మండపం వద్ద ముగ్గుల పోటీలు



భీమదేవరపల్లి, వాయిస్ టుడే సెప్టెంబర్ 15: గణేష్ మండపం వద్ద వొస్కుల అపర్ణ సుమన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో గణేష్ మండపం వద్ద నిర్వహించిన ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతిగా గొర్రె స్వప్న మాదుగుల వైష్ణవి, రెండవ బహుమతి వొస్కుల నవ్య బ్లెస్సి, మూడవ బహుమతి మాదుగుల స్వప్న రాధిక, దివ్య శ్రీవిద్యలు గెలుచుకున్నారు. కాగా పాల్గొన్న మహిళలందరికీ కుంకుమ భరణిలను బహుమతులుగా అందించారు.

# ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనానికి అందరూ సహకరించాలి

**ప్రభుత్వం తరపున అన్ని వసతుల కల్పన**

**రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



కరీంనగర్ సెప్టెంబర్ 15(వాయిస్ టుడే)గణేష్ నిమజ్జనానికి ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనానికి మండపాల నిర్వహకులు, ప్రజలు సహకరించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. మానకొండూరు చెరువు వద్ద జరిగే నిమజ్జన ఉత్సవాల ఏర్పాట్లను ఆదివారం మంత్రి పరిశీలించారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. అందరి సహకారంతో నిమజ్జన ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా, ఉత్సాహంగా నిమజ్జనంలో పాల్గొనాలని కోరారు. కరీంనగర్లో టవర్ సర్కిల్ వద్ద తొలి వినాయక ఊరేగింపు 6 గంటలకు మొదలవుతుందని, సకాలంలో ఊరేగింపు ప్రారంభించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా గణేష్ ఉత్సవాలకు అందరినీ ఆహ్వానించాలని, అందరూ ఈ ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు. రెవిన్యూ, మున్సిపాలిటీ అధికారుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. నిమజ్జనం రోజున మానకొండూరు గ్రామపంచాయతీ ఆవరణలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వం పెల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో భక్తులకు భోజనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనాల పార్కింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నిమజ్జనం పూర్తయ్యేంతవరకు అధికారులంతా అందుబాటులోనే ఉండాలని కోరారు. అవసరమైతే షిఫ్ట్ ల వారీగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ సిబ్బందికి సహకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పేయి, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.




## భావితరాలకు ఆదర్శం మోక్షగుండం విశ్వేశ్వరయ్య: ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ సెప్టెంబర్ 15(వాయిస్ టుడే)మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా కరీంనగర్‌లో అసోసియేషన్ ఆఫ్ కన్సల్‌టింగ్ సివిల్ ఇంజనీర్స్ ఇండియా, కరీంనగర్ కన్సల్టెన్ట్ సివిల్ ఇంజనీర్స్, అర్కిటెక్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంజనీర్స్ డే వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరై మాట్లాడారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య భావితరాలకు అదర్శమని అన్నారు. దేశ అభివృద్దిలో ఇంజనీర్లదే కీలక పాత్ర అన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఇంజనీర్లు కృషి చేయాలన్నారు. విశ్వేశ్వరయ్య తన నైపుణ్యాలతో ఇంజనీరింగ్ విద్యా పరిజ్ఞానంతో దేశాన్ని అభివృద్ధి వైపు అడుగులు వేయించిన గొప్ప వ్యక్తి అన్నారు. కరీంనగర్ మేయర్ వై సునీల్‌రావు మాట్లాడుతూ ఇంజనీర్లు రాష్ట్ర అభివృద్దిలో భాగస్వాములు కావాలన్నారు. సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్‌లు మాట్లాడుతూ ఇంజనీరింగ్ రంగంలో దేశానికి వన్నె తెచ్చిన గొప్పవ్యక్తి విశ్వేశ్వరయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ కన్సల్‌టింగ్ సివిల్ ఇంజనీర్స్ ఇండియా చైర్మెన్ ఈగల రాజేందర్, కార్యదర్శి గడ్డం హరికిషన్, కరీంనగర్ కన్సల్టెన్ట్ సివిల్ ఇంజనీర్స్, అర్కిటెక్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మర్రి రాజేష్, కార్యదర్శి దూస సురేష్‌బాబు, ఇంజనీర్లు కోల అన్నారెడ్డి, పెద్ది ప్రమోద్‌కుమార్, భీమనాతిని రంజిత్‌కుమార్, శ్రీకాంత్‌వర్మ, సయ్యద్ ఇఫ్తకార్, నల్ల లక్ష్మయ్య, అజ్మత్, రాజగోపాల్, వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.



## నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

కరీంనగర్ సెప్టెంబర్ 15(వాయిస్ టుడే)గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదివారం పరిశీలించారు. కొత్తపల్లి చెరువు, చింతకుంట కెనాల్ ను సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జనానికి రానున్న గణేష్ విగ్రహాల సంఖ్యను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను చెరువుల్లో, కాలువల్లో వేయకుండా ఒక ప్రత్యేక స్టోరేజ్ పాయింట్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు వ్యర్థాలను శుభ్రపరచాలని సూచించారు. నిమజ్జనం పాయింట్లలో అత్యవసర చికిత్స కోసం మెడికల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా ఎప్పటికప్పుడు పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. సౌండ్స్, లైట్స్, మంచినీటి వసతి, జనరేటర్ ఏర్పాటు వంటివి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, జిల్లా వైద్యాధికారి సుజాత పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా పుల్లెల జగన్ మోహన్



కరీంనగర్ సెప్టెంబర్ 15(వాయిస్ టుడే)తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షునిగా గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన పుల్లెల జగన్ మోహన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కరీంనగర్ నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హల్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షులు నాగుల కనుకయ్యగౌడ్ తెలిపారు. అనంతరం పుల్లెల జగన్ మోహన్ మాట్లాడుతూ బీసీ కుల సంఘాల నేతలతో కలిసి తెలంగాణ బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల సత్తా చాటే విధంగా బీసీ నేతలు సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసీలు గెలిచేందుకు కృషి చేస్తానని తెలిపారు. నా నియామకానికి సహకరించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ జిల్లా అధ్యక్షుడు కనకయ్య గౌడ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు ప్రధాన కార్యదర్శి దొగ్గల శ్రీధర్ ఉమ్మడి జిల్లా విద్యార్థి సంఘము అధ్యక్షులు నారోజు రాకేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## వాకర్స్ మామేకమై పట్టబద్రుల యం.ఎల్.సి. ఓటు ను అభ్యర్థించిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి

కరీంనగర్ సెప్టెంబర్ 15(వాయిస్ టుడే)శారీరంకంగా మానసినకంగా దృఢంగా ఉన్న వారు అనేక విజయాలను నముదు చేయడమే కాకుండా ఖ్యాతి గడిస్తారని కరీంనగర్ మెదక్ నిజామాబాద్ – ఆదిలాబాద్ పట్టబద్రుల నయోజక వర్గ అభ్యర్థి డా. వి.నరేందర్ రెడ్డి నేడు ఉదయం కరీంనగర్ జిల్లా కేద్రంలోని డా. బి.అర్ అంబేద్కర్ స్టేడియం లో నిర్వహించనటువంటి మార్నింగ్ వాక్ కార్యాక్రమానికి విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగం పటష్టపర్చడానికి విద్యార్థులకు నాణ్యతమైన విద్యనందించటానికై అహోర్నిశలు కృషిచేస్తూన్నామని చెప్పారు అదే విధంగా తెలంగాణలో పట్టభద్రుల పాత్ర చాలా ఎనలేనిదని తెలుపుతూ వారు చేసిన త్యాగాలు చాలా గొప్పనైనవని తెలిపారు. పట్టభద్రులకు అన్ని రంగాలలో ప్రాధాన్యం కల్పించటానికి తాను అన్ని రకాలుగా ప్రయత్నించడమే కాకుండా వాటిని అమలు పర్చేలా ఒత్తిడి తెస్తానని చెప్పారు. అదే విధంగా పలు సమస్యలను పరిష్కరించేదందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ప్రత్యేకంగా యువతకు ఉపాధి అవకాశాలను కల్పించి వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తానని చెప్పారు. ముఖ్యంగా వారికి స్వయం ఉపాధి పధకాలను అమలుపరుస్తామని తెలిపారు. విద్యరంగం పట్ల పూర్తి అవగహాన కల్గినవాడిగా సమాజంలో ఎదురవుతున్న సమస్యలు తెలిసినవాడిగా రాబోయే 2025 సం.లో నిర్వహింపబడే పట్టభద్రుల ఎం.ఎల్.సి. ఎన్నికలలో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు తనకే వేయాలని అభ్యర్థించారు. అదే విధంగా విద్యరంగ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తూన్న నరేందర్ రెడ్డి పలు వాకర్స్ అసోసియేషన్ కార్యావర్గాలు వారిని ఘనంగా సన్మానించారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కోసం హుజురాబాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో పర్యటించిన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**క్యాడర్ బేస్డ్ పార్టీ బిజెపి.. కార్యకర్తల శ్రమతోనే ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థాయికి**

**సభ్యత్వ నమోదులో కరీంనగర్ జిల్లాను నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి కృషి...**



హుజూరాబాద్ సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే): బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించడానికి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం రోజున హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో పర్యటించారు. ఈ మేరకు నియోజకవర్గంలోని హుజురాబాద్ పట్టణ ,రూరల్, కమలాపూర్, ఇల్లంతకుంట, జమ్మికుంట రూరల్ మండలాల్లో గంగాడి కృష్ణారెడ్డి పర్యటించి సభ్యత్వ నమోదుపై స్థానిక బిజెపి శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ క్యాడర్ బేస్డ్ పార్టీ అని, కార్యకర్తల శ్రమతోనే నేడు బిజెపి ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థాయిలో ఉందన్నారు. గతంలో కమ్యూనిస్టు చైనా పార్టీ ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానం ఉంటే దాన్ని అధిగమించి నేడు భారతీయ జనతా పార్టీ 18 కోట్ల మంది కార్యకర్తల బలంతో ప్రథమ స్థానానికి చేరుకుందన్నారు. ఇటీవల ప్రారంభించిన సభ్యత్వ నమోదులో దేశవ్యాప్తంగా కొత్తగా రెండు కోట్ల మంది నూతన సభ్యత్వాలు స్వీకరించారన్నారు. దేశ సంక్షేమం అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని , అందుకే ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని , బిజెపిలో చేరడానికి దేశవ్యాప్తంగా అనేక మంది ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. గల్లీ నుండి మొదలుకొని ఢిల్లీ వరకు పార్టీ జాతీయ నాయకత్వం సభ్యత్వ నమోదు కోసం తగిన కసరత్తు చేసిందని, అందులో భాగంగానే బిజెపి శ్రేణులంతా సభ్యత్వ నమోదుపై తగిన దృష్టి సారించి ముందు కొనసాగుతున్నారని తెలిపారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పార్టీ శ్రేణులంతా తగిన కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ జిల్లాను సభ్యత్వ నమోదులో నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి పార్టీ శ్రేణులంతా మరింత కష్టపడాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# విద్యాప్రమాణాల పెంపులో ప్రైవేటుపాఠశాలల పాత్ర కీలకం

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు, సెప్టెంబర్ 15 వాయిస్ టుడే : విద్యా ప్రమాణాల పెంపులో ప్రైవేటు పాఠశాలల పాత్ర కీలకమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ప్రోగ్రాం చైర్మన్ గా వ్యవహరించగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాష్ అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ మధుసూదన్ లతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు.



రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద బిడ్డలకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రైవేట్ పాఠశాలలు కృషి చేస్తున్నాయని కొనియాడారు. పేద బిడ్డలకు కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడడంలో ప్రైవేటు పాఠశాలల పాత్ర కీలకమన్నారు. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు జారీ చేసే విషయమై సీఎంతో మాట్లాడతానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్తింపు విషయంలో ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు సముచిత ప్రాధాన్యమిస్తామన్నారు. నిరుద్యోగ యువతకు ప్రైవేటు పాఠశాలలు ఉపాధి కల్పిస్తూ వారి కుటుంబాలకు చేయూతనిస్తున్నాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని హామీనిచ్చారు. సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా వినూత్నమైన విధానాలతో విద్యాబోధన సాగాలని, నూతన సాంకేతిక నైపుణ్యాలను పాఠశాలలు అందిపుచ్చుకోవాలని కోరారు. విద్యారంగం పై ప్రభుత్వానికి ప్రత్యేక దృష్టి ఉందని, విద్యార్థులను ఉత్తమ మానవ వనరులుగా తయారు చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల మార్కులు, ర్యాంకులపై దృష్టి సారించకుండా వారిలో విద్యాపరంగా మేధో వికాసం, తెలివితేటలు గ్రహించాలన్నారు.

ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల్లో 25 శాతం మందికి విద్యా హక్కు చట్టం కింద ఫీజు రీయంబర్స్ మెంట్ సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో విద్యా పరిశోధన, అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకై ట్రస్మా కు ప్రభుత్వం ఐదెకరాల స్థలం కేటాయించాలని కోరారు. అక్కడ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం ద్వారా నాణ్యమైన విద్య అందించడానికి వీలవుతుందన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు అందించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారానికి ఐక్యత అవసరమని సూచించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య, ఎంఈఓ రాము, సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, రాష్ట్ర సలహాదారు భూపాల్ రావు, గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన సలహాదారు శంబారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ ఖలీద్ పాషా, జిల్లా కోశాధికారి అప్పారావు, జిల్లా కార్యదర్శి యాకాంతం గౌడ్, మండల అధ్యక్షుడు రమేష్, ట్రస్మా ప్రతినిధులు పాల్గొన్నారు.



## వేములవాడ పట్టణంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

వాయిస్ టుడే .వేములవాడ. సెప్టెంబర్ 15 : సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా... భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ పిలుపులో భాగంగా ఈ రోజు వేములవాడ పట్టణంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని కామ్రేడ్ గుమ్మి పుల్లయ్యగారికి కామ్రేడ్ కడారి.రాములు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు 4500 మంది అమరులై, 3 వేల గ్రామాలను విముక్తి చేసి నిజాం నిరంకుశ పరిపాలనను భారతదేశం నుండి పారదోళరన్నారు. 1947 ఆగస్టు 15 న దేశానికి స్వాతంత్రం వచ్చినా నిజాం నవాబు వల్ల తెలంగాణాకు రాలేదని,1948 సెప్టెంబర్ 17 న భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారానే వచ్చిందని అన్నారు. అందుకే వారి యొక్క అమరత్వాన్ని,త్యాగాలను స్మరించుకోవడం, భవిష్యత్ తరాలకు తెలిపేలా చేయడం కోసం రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుల చరిత్రను పాఠ్యపుస్తకాలో చేర్చాలని అన్నారు.అందుకే సెప్టెంబర్ 11 నుండి 17 వరకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా వ్యాప్తంగా పట్టణాలు, పల్లెలు అన్నిచోట్లా వారోత్సవాలు అధికారికంగా నిర్వహించి వారిన వారిని అమరులైన యోధులను స్మరించు కోవలని కోరారు

## ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు పొందిన దాసి సతీష్ మూర్తి



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 15: ఆల్ ఇండియా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్స్ డిజిటల్ శాటిలైట్ స్టూడెంట్స్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఉత్తమ ప్రిన్సిపాల్, ఎడ్యుకేటెర్ అవార్డ్స్ 2024 కార్యక్రమం హైదరాబాద్ షాపూర్ లోని శుభం హెూటల్ లో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో వరంగల్ అండర్ రైల్వే గేట్ కరీమాబాద్ ప్రాంతంలో గల కివి పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి కి గత 23 సంవత్సరాలుగా ఎందరో పేద మధ్యతరగతి విద్యార్థినీ, విద్యార్థులకు విద్యా సేవనందిస్తూ విద్యా కుసుమాలుగా తయారు చేస్తున్న వారి కృషికి గుర్తింపుకు గాను అయన కు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తన కృషిని గుర్తించి అవార్డు ప్రధానం చేసిన అసోసియేషన్ వారికి, తనకు సహకరిస్తున్నటువంటి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి హర్షం వ్యక్తం చేశారు,ఈ అవార్డును ట్రస్మా చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు,వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, ట్రస్మా స్పోక్ పర్సన్ జయసింహ గౌడ్ చేతుల మీదుగా అవార్డు స్వీకరించడం జరిగిందని సతీష్ మూర్తి తెలిపారు.



## అష్టగణపతిల ఆరాధనతో ముగిసిన నవరాత్రి ఉత్సవాలు

కాకినాడ, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి) కాకినాడ భోగి గణపతి పీఠంలో అష్ట గణపతు ల ఆరాధనతో నవరాత్రి ఉత్సవాలను ఆదివారం నిర్వహించిన గకార గణపతి నగర సంకీర్తన తో ముగిశాయి. సోమవారం ఉదయం సుప్రభాత వేళలో అష్ట గణపతులను ఊరేగించి సిటీ వినాయక సాగర్ లో నిమర్జనం చేయనున్నారు. నవరాత్రి దీక్షలు చేపట్టిన ఆరాధకులతో సహస్ర నామార్చన లలితాదేవి సహస్ర నామ పారాయణ చేపట్టి సాగర్ లో శాస్త్రోక్తంగా నిమజ్జనం క్రతువు పూర్తి చేస్తారని గణపతిపీఠం గురు స్వామి దూసర్లపూడి రమణరాజు తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు భారీ అన్నసంతర్పణ జరుగు తుందన్నారు.

## ఘనంగా ముగిసిన వినాయక చవితి ఉత్సవాలు

### పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో అన్నదానం



ఏలూరు, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి) ఏలూరు అమీనా పేటలో పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద వేంచేసి ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవాలయం వద్ద ఉన్న వినాయక గుడి సమీపంలో వినాయక చవితిని పోలీస్ సిబ్బంది అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సురేష్ చంద్ర బహుగుణ స్కూల్ ప్రాంగణంలో అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్ డిఎస్పి శ్రీహరి మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాల ప్రకారం వివిధ మతాలు వివిద వర్గాలకు చెందిన ప్రజలు ఇటువంటి పుణ్య దినాలలో కలిసి ఒక చోటికి చేరి భోజనం చేయాలనే సంకల్పంతో మన పూర్వీకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పాటిస్తూ వస్తున్నామని అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి జీవరాశికి కూడా ఆకలి ఏర్పడుతుందని ఇటువంటి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం వలన ప్రతి ఒక్కరికి భోజన సదుపాయాన్ని కల్పించామని సంకల్పం కలుగుతుందనే భావంతోటే మన పూర్వీకులు ఇచ్చినటువంటి ఆదర్శాలను అందిపుచ్చుకుంటూ కొనసాగిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వినాయక చవితి కమిటీ సభ్యులు రవీంద్ర, డిడి ప్రసాదు, మూర్తి, రమణ వెంకటేశ్వరరావు, ఆర్ఎస్ఐ లో ఏ ఆర్ ఎస్ ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వసతి గృహాల్లో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

పర్వతగిరి/వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 15: వసతి గృహాల విద్యార్థుల ఆరోగ్యం, ఆహారం, చదువు పట్ల వార్డెన్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా వారి కీ సూచించారు. ఆదివారం నాడు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ వెనుకబడిన బాలుర వసతి గృహాన్నీ, ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలలో వసతి గృహాల్లో ఏర్పాటుచేసిన కంప్లైంట్ బాక్స్ తాళాలను తీసి విద్యార్థులు పెట్టెలో వేసిన ఫిర్యాదులను కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి హాస్టల్ తరగతి గదులను పరిసరాలను, వంట గదిని కలెక్టర్ పరిశీలించి, వార్డెన్‌ల, సిబ్బంది వివరాలను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. సంబంధించిన హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్‌లో ఉన్న సరకులను, స్టాక్ రేజిస్టర్లను పరిశీలించారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ భోజనం నాణ్యత ప్రమా ణాలు పాటిస్తున్నట్లు విద్యార్థులు తెలిపారని చెప్పారు. జిల్లాలోని అన్ని వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సమస్యల ను పరిష్కరించేందు మొదటి ప్రాధాన్యతన ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని ఈ సందర్భంగా అధికారులకు ఆదేశించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారికీ సూచించారు.

# గణేష్ నిమజనం ప్రశాంత నిర్వహిణకు అన్ని ఏర్పాట్లు పూర్తి: జిల్లా కలెక్టర్ సత్య శారద

### అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

### కోట చెరువులో గణేష్ విగ్రహాల నిమజ్జనం నిషిద్ధం



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 15: గణేష్ నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ సత్య శారదా పేర్కొన్నారు. ఆదివారం వరంగల్ పట్టణంలోని చిన్నవడ్డేపల్లి చెరువు, బెస్తం చెరువు, ఉర్సు రంగసముద్రం చెరువు, అగర్తల చెరువు తదితర గణేష్ నిమజ్జన ప్రాంతాల ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు కోట చెరువులో గణేష్ విగ్రహాల నిమజ్జనం నిషేధించడం జరిగిందని, ఈ చెరువుకు బదులుగా సమీపంలో గల దేశాయిపేటలోని చిన్నవడ్డేపల్లి చెరువులో అదనంగా క్రేన్లు, ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. కావున గణేష్ ప్రతిమలను కోట చెరువులో నిమజ్జనం చేయకుండా గణేష్ ఉత్సవ కమిటీలు, భక్తులు సహకరించాలని కలెక్టర్ కోరారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా, ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అన్నారు.

చెరువు వద్ద బారికేడ్లు క్రేయిన్లను, లైటింగ్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. చెరువులు, కాలువల్లో భారీగా నీరు ఉన్నందున ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా డీఆర్ఎఫ్ బృందాలు, గజ ఈతగాళ్ళు, ఫైర్‌సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. గణనాధుని నవరాత్రులు పూజించిన అనంతరం భక్తిశ్రద్ధలతో నిమజనం చేయుటకు సోమవారం మధ్యాహ్నం నుండి నిమజ్జనం చేసే క్రమంలో భక్తిశ్రద్ధలతో సాగసంపుటకు భక్తులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జనానికి పోలీసు బందోబస్తుతో సహా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా జరిగేలా ఉత్సవా కమిటీ సభ్యులు, గణేష్ మండల్ నిర్వాహకులు ప్రజలు సహకరించి కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, మునిసిపల్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, ఫిషరీస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం, 16 సెప్టెంబరు 2024



## మోటార్ వర్కర్స్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామనమూర్తి పిలుపు

అనకాపల్లి, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి) కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేసిన 2023 నూతన మోటార్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24,25 తేదీల్లో బెంగుళూరులో జరిగే ఆల్ ఇండియా మోటార్ వర్కర్స్ 18వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామనమూర్తి పిలుపునిచ్చారు. మండలం లోని మూలపేట గ్రామం లో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా డీజిల్, పెట్రోల్ ధరలు ఒకే విధంగా అమలు చేయాలని జాతీయ రహదారుల పై పెట్టిన టోల్ గేట్లు ఫీజులను నియంత్రించాలని భారీగా పెంచిన ఇన్సూరెన్స్,రోడ్ టాక్స్,మోటార్ వాహన విడభాగాల ధరను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ప్రమాదకరంగా ఉన్న రోడ్లు పక్కాగా వేసి వాహనదారులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అధికారం లో వస్తే వంద రోజులు డీజిల్, పెట్రోలు నిత్యావసర వస్తువులు ధరలు తగిస్తామని సంవత్సరానికి రెండు కోట్ల మంది ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి 12 ఏళ్ళు దాటిన ఒక హామీ కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సంఘంనాయకులు కృష్ణ, పల్ల నర్సింగరావు,సూరి అప్పారావు, సి.హెచ్ రాము, బి.సత్తిబాబు, సుబ్బు రాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి సన్నిధిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న.. ప్రత్యేక పూజలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి కుటుంబ సమేతంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దర్శించుకున్నారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వేదపండితులు వేదమంత్రాలతో మల్లన్న దంపతులను ఆశీర్వదించారు. ఆలయ ఈఓ భాస్కరరావు స్వామివారి అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పట్టణ కాంగ్రెస్ పార్టీ నేతలు భారత్, ముక్కెర్ల మల్లేష్, కిషోర్,భిక్షపతి గౌడ్, పత్రికా ప్రతినిధి మాధవి తదితరులు పాల్గొన్నారు.

## మోకుదెబ్బ ఖమ్మం, జిల్లా నాయకులను నియమించి సన్మానించిన జిల్లా కమిటీ


### ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్‌గా కందాల వీరేందర్ గౌడ్



ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 15 వాయిస్ టుడే : ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరావు గౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ అమరగాని వెంకన్న గౌడ్, తొడుపునూరి దానయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మరియు పంది శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మరికంటి వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బండి ఉపేందర్ గౌడ్, చింతకాని మండలం అధ్యక్షులు మరియు మోకు దెబ్బ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చర్చించి జిల్లా కమిటీలలో నూతనంగా నియమించడం జరిగింది.ఖమ్మం జిల్లా వైయస్సార్ కాలనీ చెందిన కందాల వీరేందర్ గౌడ్ ని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ నియామకం మళ్ళీ రాష్ట్ర, జిల్లా మహాసభలు నిర్వహించెవరకు కొనసాగడం జరుగుతుంది అన్నారు..పై నాయకులు మాట్లాడుతూ :- నూతనంగా నియమించబడిన నాయకులు గౌడ కులస్తుల, గీత కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేస్తూ గౌడ కులస్తులకు అన్ని రంగాలలో కుల ధమాషా ప్రకారం వాటా కోసం పార్టీలకు అతీతంగా పోరాడాలని, గౌడ సామజిక వర్గాన్ని ఐక్యం చేయాలనీ కోరుతూ మీకు రాష్ట్ర జాతీయ కమిటీలు పూర్తి అందదండగ ఉంటుంది అన్నారు.అనంతరం నూతనంగా ఎన్నిక ఐన వారిని ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో పూల మాలలు శాలవాలతో ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది.

## యువ భారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన వితరణ

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యువ భారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి వేడుకలు ప్రత్యేక పూజలు నిర్వహించారు..బీసీ కాలనీ కమిటీ హాల్ లో మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,కాలనీ వాసులు మహిళలు పాల్గొన్నారు.



# సాయుధ పోరాటం కమ్యూనిస్టులదే

### మందమర్రి పట్టణంలోని ఏఐటీయూసీ యూనియన్ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు (సిపిఐ)



మందమర్రి సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే): సింగరేణి వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పాల్గొన్నారు. అనంతరం వాసిరెడ్డి సీతారామయ్య జెండా ఆవిష్కరణ చేసి సాయుధ పోరాట అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ఆనాడు భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం పోరాడి 4500 మంది కమ్యూనిస్టు యోధుల బలిదానంతో తెలంగాణకు విముక్తి జరిగిందని తెలిపారు. బాంచను దొర అనే చేతితో బంధు కుల పట్టించి పది లక్షల ఎకరాల భూమిని రైతులకు, నిరుపేదలకు పంచడం జరిగిందని అన్నారు. దీనిని బిజెపి ప్రభుత్వం వక్రీకరిస్తూ కులమతాలకు జరిగిన పోరాటమని అభివర్ణించడం దుర్మార్గంగా ఉందని అన్నారు. జాకీర్దారులు, జమిందారులు, నైజాం నవాబుల నుండి విముక్తి కల్పించిన చరిత్ర ఒక కమ్యూనిస్టులకే ఉందని అన్నారు. ఇప్పటికైనా పాలకులు ప్రభుత్వాలు తెలంగాణ సాయుధ రహితంగా పోరాట వారోత్సవాలను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో కార్యకర్తలు పని చేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ ట్రేడ్ యూనియన్ నాయకులు శైలేంద్ర సత్యనారాయణ, భీమనాదుని సుదర్శన్, పట్టణ కార్యదర్శి కెమెరా దుర్గరాజు, ఏరియా నాయకులు సోమిశెట్టి రాజేశం ,కంది శ్రీనివాస్, పెద్దపల్లి బానయ్య, టేకుమట్ల తిరుపతి, గోపతి సత్యనారాయణ, జి సుదర్శన్ రెడ్డి, కార్యదర్శులు సంపత్, సిహెచ్ పి శర్మ తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జన శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలి: సిఐ శశిధర్ రెడ్డి



మందమర్రి సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే): గణేష్ నిమజ్జన శోభయాత్రను ప్రశాంతంగా జరుపుకోవాలని మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మందమర్రి సర్కిల్ పరిధిలో జరుగు గణేష్ నిమజ్జనం సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, సభ్యులు పోలీస్ వారి నియమాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. గణేష్ నిమజ్జన యాత్రలో అధిక సౌండ్ ఇచ్చే డీజే లకు ఎట్టి పరిస్థితులను అనుమతించేది లేదని అన్నారు.విగ్రహాలను తీసుకువెళ్లే వాహనాలపై మద్యం మత్తులో ఉన్న వారిని అనుమతించకూడదని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని అన్నారు. రెచ్చగొట్టే నినాదాలు చేయడం, మత స్థలాల దగ్గర ఊరేగింపులను ఆపడం వంటివి చేయరాదన్నారు. కనుల పండుగగా జరుగు గణేష్ నిమజ్జన యాత్రను ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని,ఎవరు కూడా ఇతర భక్తులను కానీ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించరాదని అన్నారు. ప్రతి విగ్రహ నిమజ్జనం వీలైనంత త్వరగా బయలుదేరాలని వాహనాలపై పరిమితికి మించి భక్తులు వెళ్లకూడదని అన్నారు. ఊరేగింపు సమయంలో కరెంటు తీగలను గమనించి వాహనాన్ని నడపాలని నిమజ్జనానికి ఊరేగింపుగా వెళ్లేటప్పుడు రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయకూడదని వాహనాలకు తగిన దారి ఉండేలా ఉత్సవ కమిటీ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు శాంతియుతంగా గణేష్ నిమజ్జనం శోభయాత్రను జరుపుకునేందుకు ముందస్తు ప్రణాళికలతో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన గణేష్ నిమజ్జనం రూట్ లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కెమెరాలు పూర్తిగా పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేశామన్నారు. సీసీ టీవీలు పూర్తిగా సిబ్బంది పర్యవేక్షణలో ఉంటాయని తెలిపారు. గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా జరిగేందుకు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

## లార్డ్ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైభవంగా వినాయక ఉత్సవాలు, మహా అన్న ప్రసాదం



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: లార్డ్ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక ఉత్సవాలు..యాదగిరిగుట్టలో విఘ్నేశ్వరుని ప్రత్యేక పూజలు ఆరగింపు హారతి నైవేద్యాలు ప్రసాదాలు సమర్పించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లార్డ్ గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఎస్ అఖిల్,ఎం అరుణ,ఎస్ ప్రశాంత్, పి కార్తికేయ,ఈశ్వర్, ఎస్ వరుణ్ తేజ్, పి దీపక్, పి అచ్యుత్ కాలనీ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘంలో ఘనంగా గణేష్ ఉత్సవాలు... భక్తి శ్రద్ధలతో గాన మాధుర్యం



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:యాదగిరిగుట్ట పద్మశాలి సంఘం కార్యాలయంలో విశేష పూజలు అందుకుంటున్న విఘ్నేశ్వరుడు..గణపతి మండపంలో ఆవరణలో వైభవంగా వినాయక స్వామీ భక్తి పాటలు పాడుతూ భజనలు చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన శ్రీ మద్ది స్వామి పవిత్రోత్సవాలు

జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే): ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మద్ది ఆంజనేయస్వామి దేవస్థానంలో శ్రీ స్వామి వారి పవిత్రోత్సవాల లో ఆఖరి రోజు ఆదివారం ఉదయం 6.00 గంట ల నుండి ఆలయ అర్చకులు, వేదపండితులు, యాజ్ఞికులతో శ్రీ స్వామి వారి పవిత్రోత్సవముల మాహాపూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పవిత్ర విసర్జన, దీక్షా విరమణ, మహదాశీర్వచనం, పండిత సత్కారములు జరిగాయి. అనంతరం మద్యాహ్నం 3.00 గంట ల నుండి భక్తులకు గర్భాలయ దర్శనం పునఃప్రారంభించ బడింది. ఈ పవిత్రోత్సవముల పర్యవేక్షణ అంత ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ పర్యవేక్షలలో జరిగినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.



# ఆన్లైన్ ఆటో (రాపిడ్,ఉబార్, ఓల) సర్వీస్ ఛార్జ్‌లు పెంచాలి

### ఏఐటీయూసీ అనుబంధంగా ఆటో డ్రైవర్స్ యూనియన్ ఏర్పాటు

### ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు



రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి) ఆన్లైన్లో లో బుక్ చేస్తున్న రాపిడ్ ఊబర్ ఓలా ఆటో డ్రైవర్ల కు ఆయా యాజమాన్యాలు వసూలు చేస్తున్న సర్వీస్ ఛార్జీలు పెంచాలని కనీసపు చార్జీ 60 రూపాయలు ఉండాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అంబళ్ల సూర్యారావు భవన్ కార్యాలయంలో ది రాజమండ్రి ఆన్లైన్ రాపిడ్ ఊబర్ ఓలా ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం రామచంద్ర రావు అధ్యక్షతన జరిగింది.దీనికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి నాయకులు మధు తో పాటు వి కొండలరావు పాల్గొన్నారు.తాటిపాక మధు మాట్లాడుతూరైల్వే స్టేషన్, డిమార్ట్, కంబాలచెరువు, ఆర్టీసీ కాంప్లెక్స్ తదితర బిజీగా ఉన్న ప్రాంతాల్లో కస్టమర్లు ఆన్లైన్ లోఆటో బుక్ చేసుకుని అక్కడ ఆగితే అక్కడ ఉన్న ఆటో వారు ఆన్లైన్ ఆటో డ్రైవర్ లను ఇబ్బంది పెడుతున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ విషయంపై జిల్లా ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేస్తామని కస్టమర్లను సుఖ ప్రయాణం కోసమే మా లక్ష్యం అని మధు అన్నారు.రాబిడ్ బుకింగ్ లో సింగల్ రేటు కనపడాలని మధు డిమాండ్ చేశారు. ఫ్లెక్సీ ఫైర్ మైనస్ తీసివేయాలని ఈ విషయాలపై రాపిడ్ ఉబార్ ఓలా యాజమాన్యాలకు ఫిర్యాదులు అందజేస్తామని మధు తెలిపారు. ఆన్లైన్ డ్రైవర్ల ఐకమత్యం కోసం యూనియన్ ఏర్పాటు చేశామని త్వరలోనే జనరల్ బాడీ ఏర్పాటు చేసి నూతన కమిటీ ఎన్నుకుంటామని మధు పేర్కొన్నారు. కార్యక్రమంలో సంతోష్,శివకి,చిన్నబ్బాయి, రాంబాబు, మరిడయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకోవటమే కమ్యూనిస్టులు కర్తవ్యం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ అక్టోబర్ 15 (వాయిస్ టుడే): మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగని రక్షించుకోవటమే నేడు కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యం గా ఉండాలని సిపిఎం పార్టీ .రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డిఅన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరు ఉమ్మడి గ్రామ పంచాయతీ సిపిఎం శాఖల మహాసభలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నేడు మతోన్మాద శక్తులు రాజ్యాంగాన్ని మార్చేందుకు అసలు రాజ్యాంగమే లేకుండా మనువాదాన్ని అమలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని దాన్ని తిప్పికొట్టడం కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యం అని ఆయన సందర్భంగా అన్నారు. మతోన్మాద శక్తులను ఎదుర్కొంటూ మరొక పక్కన ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని ప్రజా సమస్యల పోరాటాలతోనే ప్రజా మద్దతును పొందగలుగుతామని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఏ రూపం లో వచ్చిన మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కార్యకర్తలు అహర్నిశలులు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశాన్ని దోచుకుంటున్న బిజెపి, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా పక్కదారి పట్టించేందుకు అనేక రకాలుగా మతం పేరుతో రాజకీయాలు చేస్తుందని ఆ రాజకీయాల్లో పడి దేశ ప్రజలు మోసపోవద్దని వారు ప్రజల హక్కులను గుర్తు చేశారు.ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలనీ ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీ అమల్లో జరుగుతున్నటువంటి అవకతవకలు జరక్కుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టంగా ఏర్పాటు చేసుకోవాలని ఆయన సందర్భంగా సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటల సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మల్లు గౌతమ్, రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, సమన్వయ కార్యదర్శి బొగ్గారపు కృష్ణయ్య, మండల నాయకులు పిల్లుట్ల సైదులు, బొగ్గారపు శ్రీనివాస్, మంగ, గోపి, పెద్దరపు లింగయ్య, బాలాజీ, సత్యనారాయణ, శ్రీను నాయక్, మల్లయ్య పాల్గొన్నారు.



## అన్నబీమోజు గోవిందమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే లు నల్లమోతు భాస్కర్ రావు తిప్పన విజయసింహా రెడ్డిలు

మిర్యాలగూడ అక్టోబర్ 15 (వాయిస్ టుడే ) తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమ కారులు & బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిర్యాలగూడ బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నబీమోజు నాగార్జున చారి తల్లి అన్నబీమోజు గోవిందమ్మ (80 సంవత్సరాలు) వృద్ధాప్యములో నిన్న మధ్యాహ్నం స్వర్గస్తులయినారు.. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ నియోజకవర్గ తాజా మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు తిప్పన విజయసింహా రెడ్డి తో కలిసి వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి మృతి పట్ల ప్రగడా సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట బీ.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అల్గుబెల్లి అమరేందర్ రెడ్డి, నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ మరియు వైస్ ఛైర్మన్ లు ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, యడవెల్లి శ్రీనివాస రెడ్డి, కుందూరు వీరకోటి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మిర్యాలగూడ నియోజకవర్గ యువనాయకులు నల్లమోతు సిద్ధార్థ,డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, మాజీ జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాం నాయక్,నాయకులు కట్టా మల్లేష్ గౌడ్, జేరిపోతుల రాములు గౌడ్, చిర్ర మల్లయ్య యాదవ్, పునాటి లక్ష్మీనారాయణ, రఘుమా రెడ్డి, తలకొల శ్రీధర్ రెడ్డి, సాధినేని శ్రీనివాస రావు, గంగుల బిక్షం, వెలిచేటి రామకృష్ణ, పిన్న%శీ% యాదగిరి, పందిరి వేణు, చామర్తి వెంకటేశ్వర్లు, గుడిసె దుర్గా ప్రసాద్, తీరాందాసు విష్ణు, ఎలాద్రి, నాగేంద్ర చారి, కునాల గోపాల కృష్ణ, మాండన్ హానుమాన్ సింగ్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, మండలోజు సైదా చారి, విట్రాస్ థియేటర్ యజమాని రాకేశ్, మురళి చారి సు0కోజు, కంచి సత్యనారాయణ, ఎండి. షోయబ్, దోనేటి సైదులు, కపిల్ స్టోర్ వేణు, రాధాకృష్ణ, ఎలక్ట్రికల్ అసోసియేషన్ బ్రహ్మ చారి, ముక్క ప్రదీప్, అశోక్ చారి, సారెడ్డి సైది రెడ్డి, ఏడుకొండలు, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## నేడు వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల ప్రదర్శన



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబరు 15) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రకాశం స్టేడియంలో సోమవారం నాడు ఏర్పాటు చేయబోయే వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల ప్రదర్శనకు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ తరపున నిర్వహించే స్టాళ్ళలో రైతులకు కావలిసిన విత్తనాలు, ఎరువులు, కంపెనీల వివరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రైతులందరూ మెరుగైన వ్యవసాయం చేయడానికి నూతన పద్ధతులను నేర్చుకోవడానికి ఇది అవకాశమని, వ్యవసాయంపై ఆసక్తిగల రైతులు,యువత ఈ ప్రదేశానికి వచ్చి నూతన వ్యవసాయ విధానంపై శిక్షణ తీసుకోవాల్సిందిగా కోరారు. గతంలో ఇలాంటి ప్రదర్శనలు హైదరాబాద్ ఢిల్లీ వంటి మహానగరంలో మాత్రమే జరిగేవని చెప్పారు.

## వైద్య ఒప్పంద కార్మికులపై వేధింపులు ఆపాలి

**వేతన బకాయిలు చెల్లించాలి**

**ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ వెల్లడి**




అనకాపల్లి, సెప్టెంబర్ 15(వాయిస్ టుడే ప్రతినిధి) జిల్లాలో వైద్య విభాగంలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని కార్మికులపై వేధింపులు ఆపాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్టీఆర్ వైద్య విభాగ ఒప్పంద కార్మికుల సంఘం అధ్వర్యంలో కార్మికులు 14 వ రోజు నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా లక్ష్మణ మాట్లాడుతూ కార్మికులు గుత్తేదారులు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదన్నారు. వేతనాలు ఎప్పుడు ఇస్తారని అడిగితే బిల్లులు రాలేదని, సాకులు చెబుతున్నారని పేర్కొన్నారు. దుర్భర పరిస్థితుల్లో వైద్య విభాగ ఒప్పంద కార్మికులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తక్షణం ప్రభుత్వం స్పందించి ఒప్పంద కార్మికులకు సంబంధించి గుత్తేదారు వ్యవస్థను రద్దు చేయాలని, పురపాలక కార్మికుల తరహాలో ఆప్కాస్లో కలపాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, యూనిఫామ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మారిన తరుణంలో కొన్నిచోట్ల ఒప్పంద కార్మికులపై రాజకీయ వేధింపులు పెరిగాయని తెలిపారు. సమస్యలు పరిష్కరించిన పక్షంలో 15 వ తేదీ తర్వాత ఉద్యమం ఉధృతం చేస్తున్నామని అందులో భాగంగా జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య శాఖ అధికారి, జిల్లా కార్మిక శాఖ అధికారిలకు ప్రజా ప్రతినిధులుకు సమ్మె నోటీస్లు యిచ్చి సమ్మె వెళుతున్నట్లు లక్ష్మణ తెలిపారు.

## ఎలెక్ట్రీషియన్ (ట్రైనీ) - కేటగిరి-1 పోస్ట్ల భర్తీ కొరకు అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబరు 15 ) సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న ఎలెక్ట్రీషియన్ (ట్రైనీ) - కేటగిరి-1 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము రోజున సింగరేణి మహిళా డిగ్రీ పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. '133' ఖాళీలకు గాను అర్హులయిన '178' అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '150' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది.

సింగరేణి మహిళా డిగ్రీ పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్) వెల్ఫేర్%డ%ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ జిఎం (ఈ&ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు.ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్&ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్, జిఎం విజిలెన్స్ (ఈ&ఎం) కే.ప్రసాద రావు, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, విజిలెన్స్ ఆఫీసర్ డి.వీరయ్య, పర్సనల్ మేనేజర్ కే..ప్రకాశ రావు, బి.సమ్మయ్య, డివై.పిఎం లు డి.నాగేశ్వర రావు, కే.సంతోష్ కుమార్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎకరానికి 30 వేల పరిహారం ఇవ్వాలి

**రైతు నేతదొడ్డ వెంకటయ్య**



సూర్యాపేట ,సెప్టెంబర్ 15: ఇటీవల కురిసిన బారివర్షాలకు నాగార్జున సాగర్ ఏడుమ కాలువకు, బ్రాంచి కాలువలకు అనేక చోట్ల పడిన గండ్లను జరుగుతున్న మరమ్మత్తు పనులను పర్యవేక్షించటానికి వచ్చిన బారి నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ నలమడ ఉత్తమ్ కుమార్ రెడ్డి ని , సూర్యాపేట జిల్లా చిలుకూరు మండలం ఆర్లగూడెం గ్రామం వద్ద పడిన కాలువ గండీ వద్ద కలిసి త్వరగా కాలువ గండ్లను పుడిచి నీరు వదలాలని , ఎండుతున్నా వరి పైర్లను కాపాడలని వరదలకు కొట్టుకుపోయన, నీట మునిగిన పంటలకు పంట నష్ట పరిహారం ఎకరానికి 30,000 ఇవ్వాలని , బారీవర్షాలకు పడ్డ కలువ గండ్లు చెరువు కుంటల గండ్ల వల్ల విపరీతంగా ఉసిక మేటలు పెట్టిన పొలాలకు ఎకరానికి 50,000 బాగుచేసుకోటానికి ఇవ్వాలని , కాలువలు ,చెరువులు ,కుంటలకు పడిన గండ్లను యుద్ధ ప్రతిపదికిన పూడ్చలని విజ్ఞప్తి చేస్తూ , సాగు నీరు వెంటనే అందివ్వాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంగం పక్షాన రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య వినతి పత్రం మంత్రి కి ఇవ్వటం జరిగిందనీ వెంకటయ్య తెలిపారు.

## నూతన ఐద్వా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన మందరపు పద్మ, కోలేటి అరుణ



ముదిగొండ మండలం సెప్టెంబర్ 15 వాయిస్ టుడే : ఆదివారం ముదిగొండ లో ఐద్వా మండల మహాసభ జరిగింది. ఈ మహాసభ కు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండి పద్మ, మాచర్ల భారతి రాష్ట్ర కమిటీ సభ్యులు బుగ్గవీటి సరళ, హాజరు అయి ప్రస్తుతం సమాజం లో అభివృద్ధి లో ముందు ఉన్న ఇంకా మహిళల పట్ల వివక్ష కొనసాగు తున్నదని హాత్యాచారాలు, హాత్యలు కొనసాగుతున్నాయని అందుకు మహిళలు చైతన్యము కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు అని ముఖ్యం గా మహాలక్ష్మి పథకం కింద నెలకు 2,500 ఇస్తాం అని ఇవ్వలేదని ఇచ్చే వరకు పోరాడుతామని అన్నారు.. ఈ మహాసభ 19 మంది కార్యవర్గం ఎన్నుకొన్నది అధ్యక్షులు గా మందరపు పద్మ, కార్యదర్శి గా కోలేటి అరుణ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.. ఈ కార్యక్రమం కు మండలం లో అన్నీ గ్రామాల మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఇంజనీర్ లలితారాంను సన్మానించిన మురిగిపూడి ట్రస్ట్



నెల్లూరు, సెప్టెంబర్ 15 (వాయిస్ టుడే): ఇంజనీర్స్ డే పురస్కరించుకుని స్థానిక బాలాజీ నగర్ మాజీ కార్పొరేటర్ మరియు ఇంజనీర్ లలితా రాం ను మురిగిపూడి ట్రస్ట్ తరఫున ట్రస్ట్ అధ్యక్షుడు సతీష్ కుమార్ వారి ఇంటి వద్ద శాలువా కప్పి పుష్పగుచ్చాన్ని అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ లలితా రామ్ నెల్లూరు లోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో, దేశాల్లో కూడా తన ప్రతిభతో భవనాలు నిర్మించినట్లు చెప్పారు. అలాగే నెల్లూరు రోటరీ స్మశాన వాటికకు కూడా ఇంజనీర్ గా ఎటువంటి పారితోషికం తీసుకోకుండా పనిచేసిన వ్యక్తి అని అందుకనే అతనిని భారతదేశంలో నే ప్రముఖ ఇంజనీర్ గా గుర్తింపబడిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదిన సందర్భంగా సన్మానించడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా లలితా రాం సతీష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## చోరీ కేసులో నలుగురు అరెస్ట్

**చోరీ సొత్తు నాలుగు లక్షల స్వాధీన**



జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 15 (వాయస్ టుడే): ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణ పరిసర ప్రాంతాల్లో పలు ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు జంగారెడ్డిగూడెం డిఎస్పి యు.రవిచంద్ర తెలిపారు. పట్టణంలో అయ్యప్ప టౌన్ షిప్ టీచర్స్ కాలనీ, లో తాళాలు వేసి ఉన్న ఇంట్లో తాళాలు పగలగొట్టి చోరీ కి పాల్పడి బంగారం, వెండి, వస్తువులను దొంగిలించిన నిందితులను పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి 60గ్రాములు బంగారం , 500గ్రాముల వెండి స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి పేర్కొన్నారు. ఈ నిందితులు గతంలో కామవరపుకోట మండలం రావికంపాడు లో చోరీ చేశారని, అక్కడ చోరీ సొత్తు కూడ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు సుమారు నాలుగు లక్షల ఉంటుందని తెలిపారు. కేసులో ప్రతిభ కనబరిచిన జంగారెడ్డిగూడెం సీఐ కృష్ణబాబు, ఎస్ఐ జబీర్, ఏఎస్ఐ సంపత్, రాజేంద్ర సిబ్బందిని జంగారెడ్డిగూడెం డిఎస్పీ రవిచంద్ర అభినందించారు.



## దోమడుగు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**అన్నదాతలు చింతల రామకృష్ణ సార ప్రభాకర్ పలాటి నర్సింగ్ రావు**

వాయిస్ టుడే (గుమ్మడిదల మండల ప్రతినిధి సంగారెడ్డి జిల్లా) సెప్టెంబర్ 15/09/2024 గుమ్మడిదల మండల్ దోమడుగు గ్రామంలో ముదిరాజ్ సంఘం గణేష్ మండపంలో విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అన్నదాన ప్రసాదాలు కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు ప్రతి ఏటా ఘనంగా సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు.. చింతలభద్రయ్య చింతల సత్యనారాయణ చింతల శ్రీశైలం చింతల వీరేష్ శివ శ్రీశైలం చింతల మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## జోగు శ్రీనివాస్ జోగు భద్రకాళి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

## హాజరైన బోడుప్పల్ మేయర్ అజయ్ యాదవ్

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 15 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవేందర్ నగర్ కాలనీలో బాల వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఈ ఉత్సవాల సందర్భంగా శనివారం రోజున జోగు శ్రీనివాస్, జోగు భద్రకాళి, దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ 13వ డివిజన్ ఇన్చార్జి జెన్న రాజు, యువ నాయకులు సానిక శశి, జోగు సుధాకర్, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా జోగు శ్రీనివాస్, మాట్లాడుతూ.



అన్ని దానాల్లో కల్లా అన్నదానం గొప్పదని, ఈ సంవత్సరం ప్రత్యేకంగా అన్నదానం నిర్వహిస్తున్నానని,శ్రీ విఘ్నేశ్వర కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. అని అన్నారు.ఈ కార్యక్రమంలో బాల వినాయక యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బండ సైదులు, 25 మంది కమిటీ సభ్యులు, దేవేందర్ నగర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు స్వామి, కాలని పెద్దలు ,కాంగ్రెస్ సీనియర్, నాయకులు వివిధ కాలనీల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
సోమవారం, 16 సెప్టెంబరు 2024



# ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ నేత సీతారాం ఏచూరి కి లాల్ సలాం

## సిపిఎం లక్ష్మీదేపల్లి మండలం ఘన నివాళి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 15: భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు అఖిలభారత ప్రధాన కార్యదర్శి నిస్వార్ధ ప్రజా సేవకుడు మార్క్సిస్టు మేధావి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ నేత సీతారాం ఏచూరి కి లక్ష్మీదేవి పల్లి మండల కమిటీ ఘన నివాళి అర్పించింది. ఆదివారం స్థానిక బావోజీ తండాలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి సంతాప సభ అమర్ సింగ్ అధ్యక్షతన జరిగింది ఈ సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేడు పెట్టుబడిదారీ సమాజంలో ప్రపంచంలో కమ్యూనిస్టు భావజాలానికి మార్గదర్శకంగా ఉన్న సిపిఎం పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శి మరణించడం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని ఆయన అన్నారు మాక్సిజన్ని నిర్దిష్ట పరిస్థితులకి అన్వాయింపజేసి కార్యాచరణ రూపొందించి అమలు చేయడంలో సీతారాం ఏచూరి అందవేసిన వ్యక్తి అని ఆయన అన్నారు భారతదేశంలో మార్క్సిస్టు భావజాలాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయడంలో బిజెపి మతోన్మాదాన్ని అడుగడుగునా తిప్పి కొట్టడంలో ఏచూరి ది గొప్ప పాత్రని ఆయన అన్నారు పార్టీ నాయకుడిగా సిద్ధాంతకర్తగా పార్లమెంటు నాయకుడిగా ఉపన్యాసకుడుగా అన్ని రంగాల్లో విశేషంగా రాణించిన ఏచూరి మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆయన చెప్పారు విద్యార్థి ఉద్యమం నుండి అనేక విప్లవాత్మ మార్పులు పార్టీలో చేపట్టి విజయాలు సాధించటం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజం పని అయిపోయిందని అనుకునేటటువంటి వాళ్లకు దోపిడీ ఉన్నంతకాలం కమ్యూనిజానికి మరణం లేదని అంతర్జాతీయ వేదికల మీద నిలబడి నొక్కి వక్కాణించిన చరిత్ర సీతారాం ఏచూరి కి ఉందని ఆయన అన్నారు నేడు సీతారామం ఏచూరి లాగా మనందరం ఆయన ఆశయ సాధన కోసం పనిచేసినప్పుడే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కొండబోయిన వెంకటేశ్వర్లు మండల నాయకులు వాంకుడోత్ కోవల్ వెంకన్న సురేష్ సీతారాం దర్యా శ్రీను రాజా మన్సూర్ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# విశ్వేశ్వరయ్య విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

వాయిస్ టుడే, హనుమకొండ: ఆదివారం ప్రపంచ ఇంజనీర్స్ డే సందర్భంగా హనుమకొండ లోని వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఇంజనీర్ అధికారులతో కలిసి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ సాంకేతిక రంగంలో విప్లవాలను సృష్టించి భారత దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. మహానగర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్న ఇంజనీర్లకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ లు శంకరయ్య, ఇజిగిరి, సంఘనాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్ రావు, రిటైర్డ్ ఇంజనీర్లు శ్రీనివాస్ రావు, వెంకట్ రెడ్డి, రెడ్ క్రాస్ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈ.వి. శ్రీనివాస్ రావు, ధర్మ శ్రీనివాస్ రెడ్డి, ఏ.కృష్ణా రావు తదితరులు పాల్గొన్నారు.

# బాలాపూర్ గణేషున్ని దర్శించుకొని ప్రకత్యేక పూజలు నిర్వహించిన రామకోటి రామరాజు దంపతులు



వాయిస్ టుడే సెప్టెంబర్ 15( సిద్దిపేట జిల్లా ప్రతినిధి): వినాయక నవరాత్రులు పురస్కరించుకొని హైదరాబాద్ లోని ప్రసిద్ధి చెందిన బాలపూర్ గణేషునికి ఆదివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు దంపతులు. ఈ సందర్బంగా మాట్లాడుతూ అయోధ్యలో రామందిరం పోలిన విధంగా ఇక్కడ వినాయకుని డెకరేషన్ సెట్టింగ్ కూడ అలాగే అద్భుతంగా ఉందన్నారు. ప్రతి వ్యక్తి సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నామ్మన్నారు.

# వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ అక్టోబర్ 15 (వాయిస్ టుడే) మిర్యాలగూడ పట్టణం 9వ వార్డు ప్రకాష్ నగర్ నందు వినాయక చవితి నవరాత్రి వేడుకలలో భాగంగా ఈరోజు జరిగిన పూజలలో మిర్యాలగూడ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరూ కూడా సుభిక్షంగా సుఖంగా, ఆనందంగా ఉండాలని స్వామీ వారి చల్లని దీవెనలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని మరియు పాడి పంటలతో కలకలలాడుతూ రైతులందరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా చూడాలని కోరుకున్నారు. వారి వెంట బీ ఆర్ ఎస్ సీనియర్ లీడర్ ర్యాంబో శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎండి. ఇలియాస్ ఖాన్, మాజీద్, అయిల వెంకన్న, తెలుకుంట్ల శేఖర్, నరేష్, ఆంజనేయులు, వార్డు ప్రజలు, యువకులు, కమిటీ నిర్వాహకులు తదితరులు ఉన్నారు.



# ముగిసిన రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలు

## ముఖ్య అతిథిగా హాజరైన ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా

వాయిస్ టుడే, హనుమకొండ: తెలంగాణ ఖో ఖో అసోసియేషన్ సౌజన్యంతో హైదరాబాద్ జిల్లా ఖో ఖో సంఘం ఆధ్వర్యంలో మౌలాలి హౌసింగ్ బోర్డ్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ ఖో ఖో పోటీలు ఈ నెల 13నుండి ప్రారంభమై ఆదివారం వరకు నిర్వహించారు. ఆదివారం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల బాలికల జట్లు, అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర సంఘం బాద్యులు, న్యాయనిర్ణేతలు కలిపి దాదాపుగా 400 మంది పాల్గొంటున్నారని తెలంగాణ ఖో ఖో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి తెలిపారు. వీరందరికి చక్కటి వసతి మరియు మంచి భోజన సౌకర్యాలు కల్పించి సహాయ సహకారాలు అందించిన శ్రీ సాయి మోడల్ హై స్కూల్ మల్లాపూర్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. బాలికల విభాగంలో మొదటి నాలుగు స్థానాలలో ఆదిలాబాద్, నల్గొండ, రంగారెడ్డి, మహబూబ్ నగర్ విజేతలు గా నిలువగా బాలుర విభాగంలో ఆదిలాబాద్, రంగారెడ్డి, వరంగల్ మరియు మహబూబ్ నగర్ జట్లు విజేతలు గా నిలిచాయి. వీరికి జంగా రాఘవ రెడ్డి బహుమతులు అందజేశారు.




# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుకు అరుదైన గౌరవం

## నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి ఆహ్వానం



ముదిగొండ మండలం సెప్టెంబర్ 15 వాయిస్ టుడే : ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు.. మెక్సికో దేశంలో న్యూవోలియోన్ లోని మోంటిగ్రో నగరంలో జరగనున్న 19వ ప్రపంచ నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావాల్సిందిగా రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లును నిర్వాహకులు ఆహ్వానించారు. ప్రగతి కోసం శాంతి అనే ప్రధాన అజెండాతో ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈ 200 వ వేడుకలో నోబెల్ గ్రహీతలు, ప్రపంచ శాంతి న్యాయవాదుల సామూహిక విజ్ఞానాన్ని ఉపయోగించుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు ఆహ్వానంలో తెలిపారు. ఒత్తిడితో కూడిన ప్రపంచ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ, వ్యూహాలను ఈ శిఖరాగ్ర సమావేశంలో రూపొందిస్తామని ఆహ్వాన పత్రికలో పేర్కొన్నారు.



# యాదవ్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

భద్రాచలం, సెప్టెంబర్ 15 ( వాయిస్ టు డే ) గణపతి నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా జగదీష్ కాలనీ యాదవ్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రజల్లో ఐక్యత కు దోహదపడాలని ఆకాంక్షించారు. నవరాత్రులు తొమ్మిది రోజుల్లో చిన్నారులు, యువకులు, మహిళలు ఎంతో ఆనందం గా అందరూ కలిసి మెలిసి ఉత్సచవాలు జరుపుకోవడం శు భపరిణామం అని ఆయన పేర్కొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వాహకులను సునీల్ అభినందించారు. స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్య లో అన్నదాన కార్యక్రమం లో పాల్గొని జయప్రదం చేశారు. యాదవ సంఘం నాయకులు గోసుల శ్రీనివాస్, గొల్ల గణేష్ , బాసిబోయిన నాగరాజు, మర్లపాటి శ్రీను, నరేష్, బిఆర్ఎస్ నాయకులు ఎస్.కె అబ్దుల్ ఖాదర్ ఆకోజు పృథ్వీ, అయినాల రామకృష్ణ పాల్గొన్నారు.



# గవినోళ్ళ కృష్ణారెడ్డి దినకర్మ లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్ 15: దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి తండ్రి స్వర్గీయ గవినోళ్ళ కృష్ణారెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో , ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హాజరయ్యారు మహబూబ్ నగర్ జిల్లా, చిన్న చింతకుంట మండలం, ధమగ్నాపూర్ గ్రామం చేరుకుని, స్వర్గీయ గవినోళ్ళ కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సీఎం రేవంత్ రెడ్డి, తో ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎంపీ ఎంపి మల్లు రవి , ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్యే లు, జనంపల్లి అనిరుద్ రెడ్డి, యన్నెం శ్రీనివాస్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, మక్తల్, శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

# జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఉచిత భోజనం

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్ 15 : నవాబుపేట మండల కేంద్రంలోని జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం ఉచిత భోజనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గత ఆదివారం ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ఈ వారం కూడా కొనసాగించారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సంతకు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన క్రయ,విక్రయదారులకు, గ్రామంలోని పేద ప్రజలకు ఈ సందర్భంగా జెకె ట్రస్ట్ సభ్యులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ నర్సింహ్మాచారి కుటుంబ సభ్యులు, సుధాకర్ చారి, తదితరులు పాల్గొన్నారు.





# కాజీపేటలో ఘనంగా ఓనం ఉత్సవాలు

## ఒకే వేదికపై మలయాళీల ఆటపాట

వాయిస్ టుడే, హనుమకొండ: మలయాళీలు తమ సంస్కృతి సంప్రదాయాలతో జరుపుకునే అతిపెద్ద పండుగ ఓనం ను ఆదివారం కాజీపేట లోని ఎస్.బి.హెచ్ కాలనీలో ఘనంగా జరుపుకున్ననారు. కాజీపేటలో స్థిరపడిన సుమారు 500 మళయాలీ కుటుంబాలు ఎస్.బి.హెచ్ కాలనీ లోని కిండర్ లాండ్ స్కూల్ ప్రాంగణంలో తమ సంస్కృతి సంప్రదాయాలను అనుసరిస్తూ పిల్ల పాపలతో ఆనందోత్సవాలతో ఓనం జరుపుకున్ననారు. సంవత్సరానికి ఒకసారి భూమిపైకి వచ్చేలా విష్ణుమూర్తి ఇచ్చిన వరంతో బలి చక్రవర్తి ప్రతీ ఏట భూమి పైకి వస్తాడన్న నమ్మకంతో మళయాలీలు ఓనం పండుగను భక్తి శ్రద్ధలతో కుటుంబసభ్యులు, బంధు మిత్రులు అందరూ కలిసి అతిపెద్ద పండుగ గా జరుపుకుంటారని నిర్వాహకులు తెలిపారు. ప్రతీ ఏటా పదిరోజులుగా జరుపుకునే పండుగ చివరి రోజైన పదవరోజు తిరు ఓనంతో ముగుస్తుందని అన్నారు. రంగు రంగులపూలతో రంగవల్లులు, ముగ్గులు వేసి సంప్రదాయ నృత్యాలతో యువత కేరింతల మధ్య ఓనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ జాన్, అన్సిల్, సత్యానంద్, టి.డి జోష్, టి.డి టామి, బెన్ని, సిరియక్, డోమ్నిక్, షారోన్, బిన్ను, జోసఫ్, సెబిస్టిన్, సెరిల్ జాయ్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఎంపీ కావ్య



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ నూతన పీసీసీ అధ్యక్షుడిగా ఆదివారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను మర్యాద పూర్వకంగా కలిసిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు.

# యాదగిరిపల్లి లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలేరు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లి లో పలు ఆలయాల్లో, వినాయకుడి మండపాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండేం సంజీవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల,పట్టణ నాయకులు,యదగిరిపల్లి ప్రజలు ఉన్నారు..

# బీజేపీని అగ్రగామిగా నిలబెట్టాలి: రచ్చ శ్రీనివాస్

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: భారతీయ జనతా పార్టీ మూటకొండూర్ మండల అధ్యక్షులు తండ కృష్ణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి సభ్యత్వ నమోదు ప్రారంభ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ విచ్చేసి వారు మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని ప్రజలు అశీర్దిస్తున్నారు మరియు రాష్ట్రంలో ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారు నాయకులు కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వ నమోదు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లాలో మూటకొండూరు మండలం అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయాలని అలాగే యువతకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాలకు ఎండ కట్టడంలో యువతకు ఎల్లవేళలా భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని అలాగే రైతులను మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని తగిన సమయంలో ప్రజలు బుద్ధి చెప్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, గాజుల బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి నాగరాజు, మండల ఉపాధ్యక్షులు మల్గా అశోక్, మండల యువ మోర్చా అధ్యక్షులు భూమండ్ల సతీష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్, భూమండ్ల మురళి, రేగు నాగరాజు,నక్కిర్థ శశి కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

